జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 7 సంచిక 302 | హైదరాబాద్, జనవరి 12 శుక్రవారం 2024 | 8 పేజీలు | వెల : 5.00







# తరలిరండి

## అభివృద్ధిలో భాగస్వాములు కండి

- విదేశీయులకు సీఎం రేవంత్ పిలుపు
- కుతుబ్ షాహీ టూంబ్స్ వద్ద ప్రోగ్రామ్
- 13 దేశాల ప్రతినిధులకు సీఎం రేవంత్ ఆతిథ్యం
- పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- కార్యక్రమానికి పలువురు మంత్రుల హాజరు



హైదరాబాద్‌లోని కుతుబ్ షాహీ టూంబ్‌ల వద్ద 13 దేశాల ప్రతినిధులకు సీఎం రేవంత్ రెడ్డి గత రాత్రి ఆతిధ్యం ఇచ్చారు. అమెరికా, ఇరాన్, తుర్కియే, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, బ్రిటన్, జపాన్, థాయిలాండ్, జర్మనీ, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, ఫిన్లాండ్ దేశాల ప్రతినిధులు ఈ ట్రీట్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి సీఎం రేవంత్ స్వాగతం పలుకుతూ ప్రభుత్వ ప్రాధాన్యతలను వివరించారు.

(మిగతా 2లో..)



# 17 లోక్ సభ సీట్లు గెలిచే లక్ష్యంగా పని చేస్తాం

## ఖర్గే, రాహుల్ తో టి కాంగ్రెస్ నేతలు



ఢిల్లీ : అసెంబ్లీ ఎన్నికల విజయానికి కొనసాగింపుగా లోక్ సభ ఎన్నికలలోనూ కలసికట్టుగా పని చేస్తామని, మొత్తం 17 లోక్ సభ స్థానాలను గెలిచేందుకు శ్రమిస్తామని టి కాంగ్రెస్ నేతలు ఆ పార్టీ అధిష్టానానికి హామీ ఇచ్చారు.. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఢిల్లీలోని ఏఐసిసి కార్యాలయంలో నేడు తెలంగాణ లోక్ సభ ఇంచార్జిలతో అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ భేటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ ఈ సమావేశంలో పాల్గొనవలసి ఉన్నా ఇతర కారణాలతో ఆయన హైదరాబాద్ లోనే ఉండిపోయారు..ఈ సమావేశం అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల అంశంపై చర్చించామని తెలిపారు. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు పార్లమెంటు కో-ఆర్డినేటర్ల మీటింగ్ జరిగిందని చెప్పారు. పార్లమెంటు సార్వత్రిక ఎన్నికలలో ఏ విధంగా ముందుకు వెళ్లాలని చెప్పారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఏ విధంగా కలసికట్టుగా పని చేశారో.. పార్లమెంట్ లో కూడా అదే విధంగా ముందుకు వెళ్లాలని సూచించారని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వర్గాలను కలుపుకొని ముందుకెళ్లాలని చెప్పారని తెలిపారు. మెజార్టీ సీట్లలో గెలవాలని దిశా నిర్దేశం చేశారన్నారు. దక్షిణ తెలంగాణలో మెజార్టీ సీట్లు గెలుచుకో రావాల్సిన బాధ్యత కోఆర్డినేటర్ అని ఖర్గే చెప్పారని సురేఖ పేర్కొన్నారు. (మిగతా 2లో..)

# పనుల మీద కంటే ప్రచారం మీద ఫోకస్ చేస్తే మేమే గెలిచే వాళ్లం: కేటీఆర్



హైదరాబాద్ : ప్రజలు మనకు పదేళ్లు అవకాశం ఇచ్చారు. అధికారంలోకి వస్తాం అని కాంగ్రెస్ పార్టీ వాళ్లు కూడా అనుకోలేదు. నోటికి ఏది వస్తే అది హామీలుగా ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గురువారం మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గంపై తెలంగాణ భవన్‌లో నిర్వహించిన సన్నాహక సమావేశంలోఆయన పాల్గొని మాట్లాడారు. ఆరు గ్యారెంటీలు అన్నారు. కానీ 420 హమీలిచ్చారు.కాంగ్రెస్ వాళ్ల తప్పుడు ప్రచారం నమ్మి ప్రజలు గొప్పగా పని చేసిన నాయకులను కూడా తిరస్కరించారని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ కార్డులు ఇవ్వలేదు అని తప్పుడు ప్రచారం చేశారు. ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని ఆరోపంచారు. తొమ్మిది న్నరేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం 6,47,479 రేషన్ కార్డులు ఇచ్చిందని కేటీఆర్ తెలిపారు. (మిగతా 2లో..)

# విజిలెన్స్ కంటిన్యూ! పర్మిషన్లు, ఎస్టిమేట్లపై ఆరా?



మేడిగడ్డ: కాళేశ్వరం ప్రాజెక్టుపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు వరుసగా మూడో రోజు తనిఖీలు నిర్వహిస్తున్నారు. మహదేవపూర్‌లో సాగునీటి శాఖ కార్యాలయంలో అధికారులు తనిఖీ చేశారు. ఇరిగేషన్ డివిజనల్ కార్యాలయంలో మేడిగడ్డ బరాజ్, కన్నెపల్లి పంప్‌హౌస్‌కు సంబంధించిన రికార్డులను పరిశీలిస్తున్నారు. ప్రభుత్వం ఆదేశించిన 46 అంశాలపై అధికారులు విచారణ జరుపుతున్నారు.ముఖ్యంగా డీపీఆర్ అండ్ సీడబ్ల్యూసీ క్లియరెన్స్, సీడబ్ల్యూసీ ఇచ్చిన పంప్‌హౌస్, బరాజ్‌ల డ్రాయింగ్, డిజైన్ వివరాలు, ఇన్వెస్టిగేషన్ అండ్ సర్వే వివరాలు తేదీల వారీగా, పంప్‌హౌస్ అండ్ బరాజ్‌ల ఫౌండేషన్ ఎక్స్‌ప్లోరేషన్ వివరాలు, సీఈ, సీడీవో అప్రూవల్ డిజైన్ అండ్ డ్రాయింగ్, ఎస్టిమేట్ అండ్ అప్రూవల్ వివరాలు, అగ్రిమెంట్ కాపీ, బ్యాంకు గ్యా రెంటీస్, సప్లిమెంటల్ అగ్రిమెంట్, మేడిగడ్డ నేషనల్ డ్యాం సేఫ్టీ రిపోర్టుపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. ఇక.. పెద్దపల్లి జిల్లా రామగుండం ఎన్టీపీసీలోని మూడు ఇరిగేషన్ ఆఫీసులు, కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని ఎల్ఎండీ కాలనీలో ఉన్న ఎస్సారెస్పీ క్వార్టర్లలోని ఈఎన్సీ క్యాంప్ ఆఫీసులో కూడా విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహించారు.

# 2035 నాటికి స్పేస్ స్టేషన్ నిర్మించాలి: ఇస్రో చీఫ్ సోమనాథ్



అహ్మదాబాద్: గుజరాత్‌లోని గాంధీనగర్‌లో అంతర్జాతీయ అంతరిక్ష సమావేశం జరుగుతోంది. ఆ సమావేశంలో ఇవాళ ఇస్రో చీఫ్ ఎస్ సోమనాథ్ మాట్లాడారు. 2035లో అంతరిక్ష కేంద్రాన్ని నిర్మించాలని, ఆ కేంద్రానికి భారతీయులు వెళ్లాలని, అక్కడ పరిశోధనలు జరగాలని ఆయన అన్నారు. తన ప్రసంగంలో ఆయన ప్రధాని మోదీని కొనియాడారు. అంతరిక్ష పరిశోధనలపై ప్రధాని మోదీ ఫోకస్ పెట్టారని, ఆయన సీఎంగా ఉన్న సమయంలోనూ ఆ విజన్ పనిచేశారన్నారు. అంతరిక్షంలో మానవుల నిరంతరం సంచారం ఉండాలని ప్రధాని పేర్కొన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. భారతీయ అంతరిక్ష సంస్థ గగన్‌యాన్ ప్రోగ్రామ్‌ను చేపడుతోందని, చంద్రుడిపై ఇండియన్‌ను దించడమే లక్ష్యమని, 2040 నాటికి చంద్రుడిపై భారతీయు వ్యోమగామి ఉంటాడని భావిస్తున్నట్లు ఇస్రో చీఫ్ వెల్లడించారు. నిజానికి ఆ లక్ష్యం చాలా దూరమే అయినా.. అది చాలా దగ్గరే అని, దీని కోసం మనం 2035లోగా స్పేస్ స్టేషన్‌ను నిర్మించాలని, అక్కడికి ఇండియన్స్ వెళ్లి పరిశోధనలు చేయాలని సోమనాథ్ తెలిపారు.

# 31 నుండి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు




ఢిల్లీ: ఈనెల 31వతేదీ నుంచి ఫిబ్రవరి తొమ్మిదో తేదీ వరకు పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు కొనసాగనున్నాయి. ఈనెల 31న రాష్ట్రపతి ప్రసంగం ఉండనుంది. ఫిబ్రవరి ఒకటో తేదీన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వంలో చివరి బడ్జెట్ సమావేశాలు ఇవే. బడ్జెట్ సమావేశాల అనంతరం పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది.

# రాజ్యాంగ నిర్మాణాన్ని నాశనం చేసేందుకే: మమతా బెనర్జీ



కోల్‌కతా : రాజ్యాంగ నిర్మాణాన్ని నాశనం చేసేందుకే కేంద్రం 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' పాలసీని రూపొందించిందని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గురువారం విమర్శించారు. పాలక బిజెపి తీసుకువస్తున్న ఈ వివాదాస్పద, నియంతృత్వ పాలసీని తిరస్కరిస్తున్నట్లు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీ రాసిన లేఖలో పేర్కొన్నారు. 'నేను నియంతృత్వాన్ని వ్యతిరేకిస్తున్నాను. అలాగే మీ పాలసీని కూడా వ్యతిరేకిస్తున్నాను' అని పేర్కొన్నారు.'ఒకే దేశం –ఒకే ఎన్నిక' పాలసీ రాజ్యాంగ ప్రాథమిక నిర్మాణాన్ని నాశనం చేయాలనే ఉద్దేశంతోనే రూపొందించారని దుయ్యబట్టారు. నిరంకుశత్వం ప్రజాక్షేత్రంలోకి ప్రవేశించేందుకు ప్రజాస్వామ్య రూపమే ఈ పాలసీ అని ధ్వజమెత్తారు.

## నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి చర్యలు




భీమవరం, జనవరి 11 (ప్రజాపాలన ప్రతినిధి) : భీమవరం నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి పటిష్ట చర్యలు తీసుకోవడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మండలంలో ఆదిత్య కాలేజీ నుండి కొమరాడ, అనాకోడేరు వరకు రూ 3 కోట్ల నిధులతో నిర్మించే సీసీ, బీటీ రోడ్డు నిర్మాణానికి గురు వారం ఆయన అనాకోడేరు గ్రామంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి రోడ్డును అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. దీనిలో భాగంగా భీమవరం నుండి లోసరి వరకు ఏడు కోట్లతో నిర్మించే రోడ్డుకు సంబంధించిన పనులు త్వరలో మొదలు పెడతామని అన్నారు. మిగిలిన రోడ్ల పనులు కూడా కొన్ని జరుగుతున్నాయని, మరి కొన్ని పనులను పండుగ వెళ్లిన తర్వాత ప్రారంభించడం జరుగు తుందని అన్నారు. కొన్ని రోడ్లుకు సంబంధించి ప్యాచ్ వర్క్ కూడా చేస్తున్నామని అన్నారు. భీమవరం నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తున్నామని దీనిలో ఎటువంటి సందేహం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, జడ్పిటిసి కాండ్రేగుల నరసింహారావు, ఏఎంసి మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, ఆర్ అండ్ బి ఈఈ లోకేశ్వరరావు , డిఈ రామరాజు, తాసిల్దార్ వై రవికుమార్, గ్రామ సర్పంచ్ జుత్తిగ కనకదుర్గ వరప్రసాద్, ఎంపీటీసీ మైనపు వెంకటేశ్వరరావు, గ్రామ అభివృద్ధి కమిటీ నాయకులు అల్లూరి రవికుమార్ రాజు, నంబూరి వెంకట కృష్ణంరాజు, యర్రంశెట్టి కృష్ణమూర్తి, పెచ్చేటి సత్యనారాయణ, తానింకి బంగారయ్య, చినమిల్లి వెంకట రాయుడు, చినమిల్లి నాగన్న, కొట్టి కుటుంబరావు, జవ్వాది గణేష్ పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులకు ప్రభుత్వం షోకాజ్ నోటీసులు



ప్రజాపాలన ప్రతినిధి, గుడ్లవల్లేరు : వివిధ డిమాండ్ల నెరవేర్పు కొరకు సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులకు ప్రభుత్వం షోకాజ్ నోటీసులు పంపింది. గత 29 రోజులుగా సమ్మె చేస్తూ విధులకు హాజరు కాకుండా, బాధ్యతలు విస్మరించారంటూ ఉద్యోగం నుండి ఎందుకు తొలగించకూడదో 10 రోజుల్లో సంజాయిషీ తెలపాలంటూ ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారులు నోటీసులు పంపారు. కార్యకర్తలు, సహాయకులు అందుబాటులో లేకపోవడంతో వారి ఇళ్ళకు, అంగన్వాడీ భవనాలకు రెవిన్యూ అధికారులు సదరు నోటీసులను అంటించారు. నోటీసుల్లో అంగన్వాడీల డిమాండ్లలో ఉద్యోగ గరిష్ట వయోపరిమితి 62 ఏళ్ళకు, పదోన్నతి వయో పరిమితి 45 నుండి 50 ఏళ్ళకు పెంచుతూ, ప్రయాణ, కరవు భత్యంల బిల్లులు నెలవారీ చెల్లింపుకు ఆదేశాలిస్తూ, ఉద్యోగ విరమణ భృతిని లక్షకు పెంచుతూ, నిర్వహణా సామాగ్రి కొనుగోలుకు, భవనాల మరమత్తులకు, విద్యుత్ ఛార్జీల చెల్లింపుకు బడ్జెట్ విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు, అదేవిధంగా గ్రాట్యుటీపై కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలనుబట్టి నిర్ణయం వుంటుందని, యిప్పటికే దేశంలోనే ఎక్కువ గౌరవ వేతనం యిస్తున్న ప్రధాన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటని, మంత్రుల కమిటీ, కలెక్టర్లు విజ్ఞప్తి చేసినా సమ్మె విరమించకపోవడం ప్రజల ఆహార భద్రత, పోషకాహార లోపాలను అత్యవసరంగా పరిగణించామని నోటీసుల్లో పేర్కొన్నారు. **మా ఉద్యోగాలు తీయడమంటే మమ్ములను చంపడమే : అంగన్వాడీ ఉద్యోగులు**: గర్భిణీ, బాలింతల, చిన్నారుల ఆహార పోషణ, ఆరోగ్య సంరక్షణకే తమ జీవితాలు అంకితం చేసుకోబట్టే నిర్వహణా ఖర్చులు ముందస్తుగా నెలల తరబడి భరించామని, ప్రభుత్వ ఆదేశాలను వహిస్తూ రాత్రనక, పగలనక ఆరోగ్యాలను, కుటుంబాలను పట్టించుకోకుండా పనిచేసామని, పెరిగిన నిత్యావసర ధరలతో కుటుంబ పోషణ కష్టమై వేతనాలు పెంచమని బ్రతిమిలాడితే సామరస్యంగా పరిష్కరించక, మా మొర వినకుండా మా పేద బ్రతుకులను నెల రోజులుగా రోడ్డుపై పడవేసి, నేడు ఉద్యోగాలు తీసేస్తామంటూ నోటీసులిచ్చి బెదిరించడం ఏమిటని అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు కన్నీటి పర్యంతం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.

## ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలియజేసిన అంగన్వాడీలు



నందిగామ జనవరి 11 ప్రజా పాలన ప్రతినిధి: రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీల సమస్యల పరిష్కారానికై గత 31 రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్నారు పట్టణంలో కూడా అంగన్వాడీ సిబ్బంది 31 రోజులుగా నిరసన కార్యక్రమాలు వినూత్న రీతిలో తెలియజే యడం జరుగుతుంది. 31 వ రోజు గురువారం ఒంటి కాలిపై నిలబడి వారి నిరసన తెలియజేశారుఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె. గోపాల్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్య లు 31 రోజు నుంచి చేస్తున్న సమస్యల పరిష్కరించ కుండా కాలయాపన చేస్తుందన్నారుదేశంలో ఎక్కడా లేని విధంగా అంగన్వాడీల మీద ఎస్మా చట్టం తీసు కొచ్చి అంగన్వాడీ ఉద్యోగులను తీసేస్తామని నోటీసు లు ఇస్తున్నారు. సమస్యలు పరిష్కరించకుండా అంగ న్వాడీల చేస్తున్న ఉద్యమాన్ని నిర్బంధాలు పెట్టి అం గన్వాడీల మీద భయబ్రాంతులకు గురి చేస్తా ఉన్నా రు రాష్ట్ర ప్రభుత్వం మంత్రులు అధికారులు తక్షణమే అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాం.అన్నారుఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నందిగామ ప్రా జెక్టు కార్యదర్శి కొల్లి సరళ, మహాలక్ష్మి, వెంకట్రావమ్మ , సుజాత,వేణు, లక్ష్మి, పిచ్చిమ్మ, వనిత, రాణి, ఖాచ్య యిని, విజయ ,దుర్గ , తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలలో గెలుపు ఓటమిలు సహజం: ఎమ్మెల్యే కోవ లక్ష్మి




ఆసిఫాబాద్ జిల్లా జనవరి 11 (ప్రజాపాలన, ప్రతినిధి) : క్రీడలలో గెలుపు ఓటమిలు సహజమని, ఓడిన ప్రతిసారి గెలిపి లక్ష్యంగా విజయం సాధించాలని ఎమ్మెల్యే కోవ లక్ష్మీ అన్నారు. జిల్లా కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం గత మూడు రోజులుగా నిర్వహించిన ఎంపీపీ కప్ సెషన్ 3 క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, అదనపు కలెక్టర్ దాసరి వేణు, లతో కలిసి హాజరయ్యారు. మండలంలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్న ఎంపీపీ అరిగెల మల్లికార్జున్, ప్రోత్సహిస్తున్న జెడ్పిటిసి అరిగెల నాగేశ్వర్ రావ్ లు అభినందించారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని కీడా పాఠశాలకు కావలసిన సౌకర్యాల కోసం కృషి చేస్తామని అన్నారు.ఎంపీపీ మాట్లాడుతూ గతంలో ఆసిఫాబాద్ నుండి వివిధ క్రీడలలో రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందాలని, మన జిల్లా నుండి క్రీడాకారులు రాష్ట్ర జాతీయ స్థాయి క్రీడా పోటీలలో పాల్గొనాలని అన్నారు. ఎంపీపీ క్రీడా పోటీలు సెషన్ 3 విజయవంతం కావడానికి సహకరించిన వీడి పిఈటి ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు కాంపల్లి ఉషన్న వాక్యాతగా ఎమ్మెల్యే కోవా లక్ష్మి జ్ఞాపికలు, సర్టిఫికెట్స్, ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిఇఓ అశోక్,సింగిల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్, గంధం శ్రీనివాస్, రాధాకృష్ణ చారి, సాంబశివరావు, క్రీడల అధికారి మీనారెడ్డి, టి సుభాష్ బాబు, ఉపాధ్యాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హైమన్ డార్ఫ్-బెట్టి ఎలిజిబెత్ దంపతుల సేవలు చిరస్మరణీయం

**జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి**



ఆసిఫాబాద్ జిల్లా జనవరి 11 (ప్రజాపాలన, ప్రతినిధి) : అడవి బిడ్డల జీవన స్థితిగతులను మార్చి వారి సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేసిన హైమన్ డార్ఫ్-బెట్టి ఎలిజిబెత్ దంపతుల సేవలు చిరస్మరణీయమని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గురువారం హైమన్ డార్ఫ 37వ వర్ధంతి సందర్భంగా జిల్లాలోని జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనప కలెక్టర్ మాట్లాడుతూ ఆదివాసుల ఆత్మబంధువు హైమన్ డార్ఫ దంపతులు అని, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన 9 ఆదివాసీ తెగలకు ఒక ప్రత్యేక స్థానాన్ని కల్పించాలని కృషి చేశారని తెలిపారు. ఆదివాసీలకు విద్య లేక వెనకబడిపోయారని, ఆధునిక వ్యవసాయం తెలియక పోడు సాగు చేసి జీవనం సాగిస్తున్నారని, వారి జీవనస్థితి గతులలో మార్పులు తీసుకువచ్చేందుకు అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారం కొరకు ప్రభుత్వానికి నివేదికలు అందించారని తెలిపారు. హైమన్ డార్ఫ రచించిన ది గోండ్స్ ఆఫ్ ఆదిలాబాద్ గ్రంథంలో ఆదివాసీల సంస్కృతి సంప్రదాయాలను వివరిస్తూ వారికి భూమి, అడవి, నీటిపై పూర్తి అధికారం ఉండాలని, ఉన్నత విద్యకై శిక్షణ సంస్థలు ఏర్పాటు చేయాలని, ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా అందించాలని, ఆదివాసుల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే విధంగా ప్రభుత్వాలు పనిచేయాలని తెలిపారు. ఆదివాసీల అభివృద్ధి కోసం ఆనాడు హైమన్ డార్ఫ చేసిన కృషి ఫలితంగా నేటికీ ఆదివాసీలకు ప్రభుత్వ ఫలాలు అందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పి,వి,టి,జి,ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి**



ఆసిఫాబాద్ జిల్లా జనవరి 11 (ప్రజాపాలన,ప్రతినిధి) : పి.వి.టి.జి ల భివృద్ధిపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో పివిటిజీ ల అభివృద్ధి, పోషణ్ వాటిక, "ప్రజా పాలన" దరఖాస్తుల వివరాల ఆన్లైన్ నమోదు ప్రక్రియపై మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఐ సి డి ఎస్, ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పి.వి.పి.జి. ఆదివాసులు, గిరిజనుల సంక్షేమ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిందని, జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈనెల 15వ తేదీన ప్రధానమంత్రి వర్చువల్ విధానం ద్వారా పి.వి.టి.జి. లబ్ధిదారులతో మాట్లాడే కార్యక్రమం ఉన్నందున సంబంధిత అధికారులు అవసరమైన ఏర్పాట్లను ఆదేశించారు. జిల్లాలోని 50 అంగన్వాడి కేంద్రాలలో ఈనెల 20వ తేదీలోగా పోషణ్ వాటికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమంలో 5 గ్యారంటీ పథకాల కొరకు ప్రజల నుండి అందిన దరఖాస్తుల పూర్తి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసే ప్రక్రియను నిబంధనల మేరకు మండలాల వారీగా ఈ నెల 17వ తేదీలోగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పనుల మీద కంటే ప్రచారం మీద ఫోకస్ చేస్తే మేమే గెలిచే వాళ్లం: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

అంతేకాదు దేశంలో అత్యధికంగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చింది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. మేము ఏనాడు చెప్పుకోలేదు. ప్రభుత్వ ఉద్యోగులకు సైతం అత్యధిక వేతనాలు ఇచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం కానీ మేము చెప్పుకోలేదు, ప్రచారం చేసుకోలేదన్నారు.

**చెప్పుకోవడంలో విఫలమయ్యాం..**

దేశంలో అందరికన్నా ఎక్కువగా ప్రభుత్వ ఉద్యోగులకు 73% జీతాలు పెంచిన ఏకైక నాయకుడు కేసీఆర్. 29 లక్షల ఫించన్లను 46 లక్షలకు పెంచినా ఏనాడు చెప్పుకోలేదని గుర్తు చేశారు. దేశంలో అందరికన్నా ఎక్కువ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించింది తెలంగాణ ప్రభుత్వమే కానీ ఇలాంటి అనేక అంశాలను చెప్పుకోవడంలో విఫలమయ్యాం. అందుకే కాంగ్రెస్ పార్టీ అబద్ధాల ముందు అభివృద్ధి ఓడిపోయిందని కేటీఆర్ పేర్కొన్నారు. పనుల మీద కంటే ప్రచారం మీద ఫోకస్ చేసి ఉంటే మేమే గెలిచే వాళ్లం అన్నారు.

**ప్రజలను లైన్‌లలో నిలబెట్టలేదు..**

వందలాది సంక్షేమ కార్యక్రమాలు మన ప్రభుత్వ హయాంలో అమలు చేసినా, ఏనాడు కూడా ప్రజలను లైన్‌లలో నిలబెట్టలేదు. ప్రజల సౌకర్యమే చూసాము కానీ రాజకీయ ప్రయోజనం, రాజకీయ ప్రచారం గురించి ఏనాడు ఆలోచించలేదన్నారు. ప్రజలు మనల్ని పూర్తిగా తిరస్కరించలేదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. బీఆర్ఎస్ పార్టీకి మూడో వంతు సీట్లు 39 వచ్చాయి. 14 స్థానాల్లో ఓటమి కేవలం గరిష్ఠంగా 6 వేల ఓట్ల తోనే జరిగింది. మొత్తంగా కాంగ్రెస్ పార్టీకి మనకు తేడా కేవలం 1.85 శాతమేనని స్పష్టం చేశారు.

**మహబూబ్‌బాద్ గెలుపే మనకు సోపానం..**

స్థానిక సంస్థల నుంచి మెదలుకొని, అసెంబ్లీ దాకా బలమైన నాయకత్వం మనకున్నది. బలమైన ప్రతిపక్షం మనది. అన్నిటికి మించి కేసీఆర్ లాంటి గొప్ప నాయకుడు మనకున్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికలే మన గెలుపునకు సోపానం కావాలన్నారు. ఎన్నికల ముందు రైతు రుణమాఫీ చేస్తామంటూ రేవంత్ రెడ్డి అనేక మాటలు మాట్లాడారు. రుణం ఉన్నవాళ్లే కాదు, వ్యవసాయ రుణం లేనివాళ్లు కూడా తీసుకోండని సూచించారు. అధికారంలోకి రాగానే వెంటనే రుణమాఫీ చేస్తామన్నారు. ఇచ్చిన అడ్డగోలు హామీలను నెరవేర్చే దారిలేకనే అప్పులంటూ, శ్వేతపత్రాలంటూ నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు.

**అందరినీ కలుపుకుపోతాం..**

ఎవరు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదు. ఇలాంటి పార్టీ సమావేశాలను వరుసగా పెట్టుకుందాం. అనుబంధ సంఘాలను బలోపేతం చేసుకుందామన్నారు. పార్టీకి అన్ని వర్గాలను దగ్గరయ్యేలా కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. గిరి జనులకు స్థానిక సంస్థల రిజర్వేషన్ తో పాటు.. పోడు భూముల పట్టాల పంపిణీ, అనేక ఇతర సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో కొనసాగించింది. అయినా గిరిజనులు ఎక్కువ ఉన్న చోట్లకూడా ప్రజలు పూర్తి మద్దతు మనకివ్వలేదన్నారు. ఇలాంటి వాటన్నింటిపై ఆత్మవిమర్శ చేసుకుని ముందుకుపోదామని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు.


## 17 లోక్ సభ సీట్లు గెలిచే లక్ష్యంగా పని చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంటు ఎన్నికల విధివిధానాలపై చర్చ జరిగిందని తెలిపారు. పార్టీ అధ్యక్షుడు ఖర్గే కొన్ని నియమ నిబంధనలు చెప్పారన్నారు. పార్టీలో ఉన్న వివిధ స్థాయి నేతలు చేయాల్సిన కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని పేర్కొన్నారు. కాగా.. నల్గొండ సీటు 3లక్షల ఓట్లతో గెలుస్తుందని అంటూ అలాగే మరో 14 పార్లమెంట్ స్థానాలు పార్టీ గెలిచే అవకాశం ఉందని చెప్పారన్నారు. అందరూ సమన్వయం చేసుకుంటూ పార్టీని బలోపేతం చేయాలంటూ సూచించారని ఉత్తమ్ కుమార్ తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చ చేసామని తెలిపారు. ప్రచారం ఎలా ఉండాలి.. పోల్ మేనేజ్మెంట్, ప్రజలతో మమేకం అవ్వడంపై ఖర్గే మార్గానిర్ధేశం చేశారన్నారు. దేశ ప్రజలు కాంగ్రెస్ ను గెలిపించాలని భావిస్తున్నారని చెప్పారు. తెలంగాణలో 17 కి 17 స్థానాలు గెలవడమే లక్ష్యంగా పనిచేస్తామని పొన్నం పేర్కొన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంటేనే రాష్ట్రానికి మరిన్ని నిధులు వస్తాయని అన్నారు. రెండు మూడు స్థానాలకోసం బీఆర్ఎస్, బీజేపీ పార్టీల మధ్య పోటీ ఉంటుందని చెప్పారు. గత ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసిందని ఆరోపించారు. 17కి 17 స్థానాల్లో గెలిపిస్తే ఆరు గ్యారెంటీలతోపాటు మరిన్ని సంక్షేమ పథకాలు అందించేందుకు అవకాశం ఉంటుందని పొన్నం చెప్పారు.

# తరలిరండి..

## అభివృద్ధిలో భాగస్వాములు కండి..



- విదేశీయులకు సీఎం రేవంత్ పిలుపు
- కుతుబ్‌షాహీ టూంబ్స్ వద్ద ప్రోగ్రామ్
- 13 దేశాల ప్రతినిధులకు సీఎం ఆతిథ్యం
- పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- కార్యక్రమానికి పలువురు మంత్రుల హాజరు

హైదరాబాద్‌లోని కుతుబ్ షాహీ టూంబ్‌ల వద్ద 13 దేశాల ప్రతినిధులకు సీఎం రేవంత్ రెడ్డి గత రాత్రి ఆతిథ్యం ఇచ్చారు. అమెరికా, ఇరాన్, తుర్కియే, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, బ్రిటన్, జపాన్ , థాయిలాండ్, జర్మనీ, శ్రీలంక , బంగ్లాదేశ్, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, ఫిన్లాండ్ దేశాల ప్రతినిధులు ఈ ట్రీట్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారికి సీఎం రేవంత్ స్వాగతం పలుకుతూ తమ ప్రభుత్వం ప్రాధాన్యతలను వివరించారు.

**అన్ని వర్గాల వారికి ప్రాధాన్యం..**

అభయహస్తం కింద అన్ని వర్గాల అభ్యున్నతికి నూతనంగా ఏర్పాటు అయిన ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తున్నట్లు సీఎం తెలిపారు. నూతనంగా ఏర్పాటైన ప్రభుత్వం 'అభయహస్తం'తో అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ తదితర నేతలను స్ఫూర్తిగా తీసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం సమానత్వం, పారదర్శకతతో పనిచేస్తోందని వెల్లడించారు.

**ఆరు హామీలతో సంక్షేమం..**

ఆరు హామీలతో సంక్షేమ రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవిస్తుందని సీఎం రేవంత్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇస్తుందన్నారు. యువత భవిష్యత్తు, పారిశ్రామికాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. పారిశ్రామిక పెట్టుబడులకు సంబంధించిన అవకాశాలను ఆయా దేశాలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అన్ని దేశాలతో సత్సంబంధాలు కొనసాగించేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని చెప్పారు. తెలంగాణను పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు ముందుకు రావాలని సీఎం కోరారు. అందుకు తగిన సూచనలు చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, శ్రీధర్ బాబు, తెలంగాణ సీఎస్ శాంతికుమారి, పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేష్ రంజన్, హైదరాబాద్ రీజినల్ పాస్‌పోర్ట్ అధికారిణి స్నేహజ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## భరత్ విద్యాసంస్థలలో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు




మధిర రూరల్ జనవరి 11 ప్రజా పాలన ప్రతినిధి: మున్సిపాలిటీ పరిధిలో భారత విద్యాసంస్థల ఆధ్వర్యంలో అంబరాన్ని అంటినసంక్రాంతి సంబరాలుప్రత్యేక ఆకర్షణగా నిలిచిన బొమ్మల కొలువు,పిండి వంటలు,పాల పొంగళ్ళు,బోగి మంటలు,ముగ్గుల పోటీలు మున్సిపాలిటీలోభరత్ విద్యా సంస్థల అధినేత శీలం వెంకటరెడ్డి ఆధ్వర్యంలో గురువారం సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో బొమ్మల కొలువు,పాల పొంగళ్ళు,బోగి మంటలు,చిన్న పిల్లలకు భోగి పళ్ళు పోయడం,మన సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా భారతీయ పిండి వంటలు,పాఠశాల విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగిందిఅనంతరం ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా విద్యాసంస్థల కరెస్పాండెంట్,మున్సిపల్ వాయిస్ ఛైర్మన్ శీలం విద్యాలత హాజరై ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులను అందజేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు,ఉమా,డీన్ రవీందర్ రెడ్డి, స్రవం తి,నాగ రాజు,పాషా,అజీమ్,గణేష్,రమేష్,శశికళ,హెప్సిబా,విజయ్ భాస్కర్,పూ జిత,రాజేశ్వరి,త్రివేణి,ప్రశాంతి,రాజ్యల క్ష్మి,త్రివేణి,జ్యోతి,సీ త,శిల్ప,పద్మ,జ్యోతి,లావణ్య,నారాయణమ్మ,స్వాతి తదిత రులు పాల్గొన్నారు.

## యుపిఎస్ ఖమ్మంపాడు లో ఘనంగా సంక్రాంతి ముగ్గులపోటీలు





మధిర రూరల్ జనవరి 11 ప్రజా పలన ప్రతినిధి మండలం పరిధిలో ఖమ్మంపాడు యుపిఎస్ స్కూల్లో ఏర్పాటు చేసిన సంక్రాంతి సం బరాలుసంక్రాంతి రం గవల్లులతో సరదాగా గడిపిన విద్యార్థులుసంక్రాంతి పండుగను పురస్కరించుకుని రేపటి నుండి ప్రభుత్వ పాఠశాలలకు సెలవులు ప్రకటించడం తో ఈ రోజు యుపిఎస్ ఖమ్మంపాడు పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగాలిపాఠశాల ప్రధానోపాధ్యాయులు తుమాటి.కృష్ణా రెడ్డిలి మాట్లాడుతూ చిన్నారులు ముగ్గుల పోటీల్లో ఎంతో సంతోషంగా ,ఉల్లాసం గా పాల్గొన్నారని అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈకార్యక్రమ నిర్వహణలో పాఠశాల సిబ్బంది ఎస్.కె.మదార్ కొమ్ము.శ్రీనివాసరావు ఆర్.బ్రహ్మ రెడ్డి, కెసునీత సిహెచ్.జ్యోతి పాల్గొన్నారు

## రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

మధిర రూరల్ జనవరి 11 ప్రజాపాలన ప్రతినిధి: నియోజవర్గ పరిధిలో ఈరోజు మధ్యాహ్నం రెండు గంటలకు ముందు మధిర మోటమర్రి రైల్వే స్టేషన్ల మధ్యన ఎటు బ్రిడ్జ్ సమీపంలో కె ఎం ఎం నెంబర్ 527/ 31-29 వద్ద ఎగువ కు వెళ్ళు రైలు బండి క్రిందపడి గుర్తు తెలియని పురుషుడు వయస్సు సుమారు 25 సంవత్సరాలు గల వ్యక్తి ఆత్మహత్య చేసుకొని మరణించినాడు. అతని వద్ద ఎలాంటి గుర్తింపు కార్డులు ఆధారాలు లభించలేదు, ఆ వ్యక్తి శవాన్ని గుర్తించుట కొరకు మధిర ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ నందు భద్రపరచడమైనది. ఇట్టి కేసుని శ్రీ పి భాస్కర రావు ఖమ్మం జిఆర్పిఎస్ఐ నమోదు చేయగా ఆర్ఓపి ఇంచార్జ్ ఎస్ వేణుగోపాల్ రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు. పై ఫోటో గల వ్యక్తిని గుర్తించిన ఎడల ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు 9963641484, 8712658589

### శ్రీ భాస్కర్ మెమోరియల్ స్కూల్ ఘనంగా సంక్రాంతి ఉత్సవాలు

ఎర్రుపాలెం జనవరి 11 ప్రజా పాలన ప్రతినిధి ఎర్రుపాలెం మండలం మీనవోలు లోనీ శ్రీ భాస్కర మెమోరియల్ స్కూల్ నందు సంక్రాంతి ఉ




త్సవాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉభయ రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగ ఘనంగా నిర్వహించుకోవడం మన సాంప్రదాయ పద్ధతిలో దేశంలోనే సంక్రాంతి పండుగ పెద్ద పండుగని బంధుమిత్రులకు అందరూ కలిసి పండగ వాతావరణం ఉంటుందని అందరికీ భోగి సంక్రాంతి కనుము శుభాకాంక్షలు తెలిపారు. అనంతరంప్రకృతితో ముడిపడి ఉన్న ఈ సంక్రాంతి పండుగ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల కళలను ప్రదర్శించారు భోగిమంటలు ,రంగవల్లులు గంగిరెద్దు ప్రదర్శన, హరిదాసు,ధాన్యపు రాశుల తో రైతులగా వేషాలు అదేవిధంగా చిన్నారులకు భోగి పండ్లు గాలిపటాల ప్రదర్శన మొదటి అంశాలలో విద్యార్థులు తమ ప్రతిభను చూపించారు అనంతరం.విద్యార్థినులకు నిర్వహించిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ భాస్కర స్కూల్ కరస్పాండెంట్ భట్ల పెనుమర్తి సూర్యనారాయణ డైరెక్టర్ వెంకటేశ్వరావు ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీదేవి ఉపాధ్యాయులు వాసు గిరిబాబు కాటయ్య వెంకటేశ్వరరావు పర్వీన ,మేరీ, పద్మజ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# రెండేళ్లలో 624 ప్రమాదాలు

### 430 మంది మృతి, 634 మంది క్షతగాత్రులు
### మితిమీరిన వేగం, నిర్లక్ష్యంతో ప్రమాదాలు
### నేటి నుంచి 17వ తేదీ వరకు జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు



ఉమ్మడి నల్లగొండ జిల్లాలో విస్తరించిన హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి(ఎన్‌హెచ్-65) ప్రమాదాలకు నెలవుగా మారింది. నిత్యం ప్రమాదాలతో నెత్తురోడుతోంది. గత రెండేళ్లలో 624 మంది ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. 430 మంది ప్రాణాలు కోల్పోగా, 634 మంది క్షతగాత్రులుగా మిగిలారు. వెరసి హైవే ప్రమాదాలకు అడ్డాగా మారింది. అతివేగం, నిర్లక్ష్యం ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా అధికారులు పేర్కొంటున్నారు. ప్రమాదాల నివారణలో జాగ్రత్తలే ప్రధాన భూమిక పోషిస్తాయని అధికారులు తెలుపుతున్నారు. ఉమ్మడి జిల్లాలోని రాష్ట్ర సరిహద్దు నల్లబండగూడెం నుంచి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ సమీపం లోని దండుమల్కాపురం వరకు విస్తరించి ఉంది. సుమారు 145 కిలోమీటర్ల ఉన్న ఈ హైవేపై చిట్యాల, చౌటుప్పల్,నార్కట్‌పల్లి, నకిరేకల్, కేతేపల్లి, సూర్యాపేట, మునగాల, కోదాడటౌన్, కోదాడరూరల్ పోలీసస్టేషన్లు ఉన్నాయి. ఆయా స్టేషన్ల పరిధిలో ఈ హైవే ప్రమాదాలకు అడ్డాగా మారింది. వాహనదారుల మితిమీరినవేగం, చిన్న,చిన్న పొరపాట్లు, నిర్లక్ష్యాలతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని రవాణా శాఖ నిపుణులు పేర్కొంటున్నారు. సామర్థ్యానికి మించి సరుకు, ప్రయాణికు ల రవాణా, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంతో రెప్ప పాటులో ప్రమాదాలకు కారణమంటున్నారు. అందుకు 2022, 2023 డిసెంబరు చివర నాటికి రెండేళ్లలో(24నెలలు, 730 రోజులు, 17,520 గంటల) జరిగిన 624 ప్రమాదాలు ఆయా ప్రమాదాల్లో 430 మంది మృతి చెందడం, 634మం ది క్షతగాత్రులుగా మిగలడాన్ని నిదర్శనంగా చెబుతున్నారు. ప్రమాదాలు వాహనదారుల కుటుంబాలలో విషాదాన్ని నిం పటంతో పాటు కుటుం బసభ్యులను అనాథలుగా మార టం ఆందోళన పరుస్తోంది. ప్రమాదాలకు ప్రధానకారణం నిర్లక్ష్యం, వాహనం ఉన్న ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, అప్రమత్తంగా నడిపితే ప్రమాదాలకు అవకాశం ఉండదని నిపుణులు పేర్కొంటున్నారు. అదేవిధంగా జాతీయ రహదారి నిర్మాణంలోని సాంకేతిక సమస్యలు కూడా ప్రమాదాలకు కారణమని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రమాదాల నివారణకు నేటి నుంచి జరిగే జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల సందర్భంగానైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**రెండు రోజులకు ఒకరుచొప్పున**: ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని హైవే-65పై ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయి. సగటున రెండు రోజులకు ఒకరు చొప్పున ప్రమాదాల్లో మృతి చెందుతున్నారు. హైవేపై 2022లో 326 ప్రమాదాలు చోటుచేసుకోగా 225 మంది మృతి, 337 మంది క్షతగాత్రులయ్యారు. 2023లో 298 ప్రమాదాల్లో 205 మంది మృతి చెందగా, 297 మంది క్షతగాత్రులయ్యారు. మొత్తంగా రెండేళ్లలో 624 ప్రమాదాల్లో 430 మంది మృతి చెందారు. అయితే రహదారి నిర్మాణం సక్రమంగా చేపట్టకపోవడంతో బైపాసలు, జంక్షన్‌లు, క్రాసింగ్‌లు, ఇంటర్ సెక్షన్లలో ప్రమాదాలు జరుగుతున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో రహదారిపై ప్రమాదం జరగకుండా వాహనదారులు గమ్యం చేరాలంటే అతివేగం, నిర్లక్ష్యం వీడాలని నిపు ణులు సూచిస్తున్నారు. అదేవి ధంగా హైవేపై అవసరమైన చోట అండర్‌పాసలు, ఫైఓవర్లు నిర్మించాలని ప్రజలు కోరుతు న్నారు.

**జాగ్రత్తలతో ప్రమాదాలకు చెక్**: ద్విచక్రవాహనం నడిపేవారు విధిగా హెల్మెట్, కారులో ప్రయాణించేవారు సీటు బెల్టును ధరించాలి. మద్యం తాగి వాహనం నడుపకుండా ఉంటే సగం ప్రమాదాలకు అడ్డుకట్ట వేయవచ్చని అధికారులు పేర్కొం టున్నారు. అంతేకాక ద్విచక్ర వాహనంపై ఇద్దరే ప్రయాణించాలి, ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను, పిల్లల ను ఎక్కించరాదు. డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ మాట్లాడకపోవటం. వాహనాలు మలువు తిప్పేట ప్పుడు, వెనుకవారికి సిగ్నల్ ఇవ్వటం చేయాలి. ఆటోడ్రైవర్ పక్కన ఎవరినీ కూర్చోకుండా చూడటం, రహదారికి ఎడమవైపు మాత్ర మే లారీలు, బస్సులు, ద్విచక్రవాహనాలు నడపితే ప్రమా దాలు నివారించవచ్చు. వాతా వరణం అనుకూలంగా లేనప్పుడు తక్కువ వేగంలో వెళ్లాలి. వాహనం కండిషన్‌ను ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలి. ట్రాఫిక్ నిబంధనలు, ట్రాఫిక్ సిగ్నల్స్ తప్పకుండా పాటిస్తే ప్రమాదాలు జరుగవని రవాణశాఖ అధికారుల చెబుతున్నారు.

**రహదారిపై బ్లాక్‌స్పాట్స్**: హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై పెద్దకాపర్తి, చిట్యాల, కట్టంగూరు, కొర్లపహాడ్, జనగాం క్రాసురోడ్డు, దురాజ్‌పల్లి గ్రామం, ముకుందాపురం, ఆకుపాముల బైపాస్, కొమరబండ క్రాస్‌రోడ్డు, మేళ్లచెర్వు క్రాస్‌రోడ్డు, శ్రీరంగపురం, రామాపురం క్రాస్ రోడ్డు వద్ద బ్లాక్‌స్పాట్స్(తరుచూ ప్రమాదాలు జరిగే చోట్లు)ను అధికారులు గుర్తించారు. ఆయా చోట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు.

**ఈ లోటు తీర్చనిది...**: కుమారుడు, కుమార్తెతో ఆనందంగా గడుపుతున్న మురళీకృష్ణ కుటుంబం సంక్రాంతి పండగ మరునాడు ప్రమాదంలో చిన్నాభిన్నమైంది. అత్తగారిల్లైన నూజివీడు మండలం పోతిరెడ్డిపల్లికి వెళ్లి వస్తుండగా టైర్ పంక్చర్ కావడం, అతివేగంగా వెళ్తున్న కారు ఆ కుటుంబాన్ని మృత్యుమార్గం పట్టించింది.. మంచి ఉద్యోగం, ఉన్నతంగా చదువుతున్న పిల్లలతో ఆనందానికి ఏలోటూ లేకుండా సాగుతున్న క్రమంలో ప్రమాదంలో మురళీకృష్ణతో పాటు కుమార్తె, భార్య కవిత, ధనూష మృతి చెందారు. ఇప్పుడు కుమారుడు యువనీతకృష్ణ ఒంటరి వాడయ్యాడు.. ఆ బాలుడు భవిష్యత్తును అంధకారం చేసింది.. అండగా ఉండి, ఆప్యాయతలు పంచే అమ్మ నాన్నలు లేకపోవడం ఆ బాలుడికి తీరనిలోటు..

**నిర్లక్ష్యంగా డ్రైవింగ్‌తోనే ప్రమాదాలు : ఎంవీఐ బాబురావు**: రోడ్డు ప్రమాదాలకు కారణం నిర్లక్ష్యపు డ్రైవింగ్. ద్విచక్రవాహనదారులు, కారు, ఆటో నడిపేవారు అతివేగంతో ప్రమాదా లు చోటుచేసు కుంటున్నాయి. ట్రాఫిక్ నిం బంధనలు పాటించరు. ఫలి తంగా ఎక్కువ ప్రమాదాలు జరుగు తున్నాయి.ప్రతీ వాహ నాదారుడు బాధ్యతగా రోడ్డు నిబ ంధనలు పాటించి ప్రమాదాలకు అడ్డుక ట్టవేయాలి.

## ఐబి చౌరస్తాలో మాతా, శిశు ఆసుపత్రి నిర్మిస్తాం

**ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్**



మంచిర్యాల టౌన్, జనవరి 11, ప్రజాపాలన : మంచిర్యాల రహదారులు, భవనాలు శాఖ అతిథి గృహం స్థలంలో మాతా, శిశు ఆసుపత్రి నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు వెల్లడించారు. గురువారం ఆయన నివాస గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐ బీ స్థలంలో అనాలోచితంగా నిర్మాణం జరుపుతున్న మార్కెట్ కాంప్లెక్స్ నిలిపి వేసి అందరికి అందుబాటులో ఉండే విధంగా ఆసుపత్రిని నిర్మిస్తామని తెలిపారు. అలాగే అదనంగా మరో మూడు వందల పడకల ఆసుపత్రిని నిర్మిస్తామని చెప్పారు. మంచిర్యాల లో తిలక్ నగర్, ఏసీసీ, గోదావరి రోడ్ ,సాయి కుంట లో స్మశానవాటికలు నిర్మించాలని సంకల్పించినట్లు తెలిపారు. ఏసీసీ లో ఆధునాథన సౌకర్యాలతో స్మశానవాటిక నిర్మిస్తున్నామని వివరించారు. గూడెం ఎత్తిపోతల పథకం ద్వారా రెండవ పైపులైన్ తో సాగునీరు సరఫరా చేస్తున్నామని తెలిపారు. మంచిర్యాల లో డంప్ యార్డు సమస్యను రూపుమాపుతానని భరోసా ఇచ్చారు. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని మున్సిపాలిటీ లలో స్వచ్ఛమైన తాగునీరు రోజు సరఫరా చేస్తామని అన్నారు. ఓవర్ బ్రిడ్జిపై 15 లక్షలతో రోడ్ ను వేయడంతో పాటు రోడ్ ఇరువైపుల పూల మొక్కలు , టైల్స్ వేస్తున్న ట్లు తెలిపారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను దశల వారిగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున నిధులు తీసుకురావాలనే కృతనిశ్చయంతో ఉన్నానని అన్నారు. లక్షెట్టి పేటలో తాను విద్యాబుద్ధులు నేర్చుకున్న ప్రభుత్వ పాఠశాల భవనం మరమ్మతులకు నిధులు మంజూరు చేయించాలని, నస్పూర్ లో ప్రభుత్వ అక్రమానికి గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని నిరుపేదలకు పంపిణి చేస్తానని చెప్పారు. రేషన్ కార్డుల పంపిణీ..500 రూపాయలకు వంట గ్యాస్ సిలిండర్ పథకం అమలు జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ లపై అవిశ్వాసంకు సహకరించిన కౌన్సిలర్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈసమావేశంలో కాబోయే ఛైర్మన్ డాక్టర్ రావుల ఉప్పలయ్య, వైస్ ఛైర్మన్ సల్ల మహేష్, కౌన్సిలర్ లు, పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## నెగ్గిన అవిశ్వాస తీర్మానం



మంచిర్యాల టౌన్, జనవరి 11, ప్రజాపాలన: మంచిర్యాల పురపాలక సంఘం బీఆరెస్ కు చెందిన ఛైర్మన్ పెంట రాజయ్య, వైస్ ఛైర్మన్ గాజుల ముకేశ్ గౌడ్ లపై ప్రవేశపెట్టిన అవిశ్వాసంలో కాంగ్రెస్ కౌన్సిలర్ లు నెగ్గారు. గురువారం ఆర్డీవో సమక్షంలో అవిశ్వాసం ప్రక్రియ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంకు బీఆరెఎస్ కౌన్సిలర్ లు గైరాజర్ కాగా కాంగ్రెస్ కౌన్సిలర్ లు 26 మంది, బీజేపీ కౌన్సిలర్ మోతే సుజాత హాజరయ్యారు. ఛైర్మన్, వైస్ ఛైర్మన్ లపై అవిశ్వాసము పెట్టాలని గతంలో కాంగ్రెస్ కౌన్సిలర్ లు సంతకాలతో కూడిన వినతి పత్రం ను కలెక్టర్ కు అందజేశారు. నిర్దేశిత గడువు అనంతరం గురువారం అవిశ్వాసం ప్రక్రియలో భాగంగా సమావేశం ఏర్పాటు చేసి ఓటింగ్ నిర్వహించారు. ఉదయం ఛైర్మన్ కు మధ్యాహ్నం వైస్ ఛైర్మన్ కు అవిశ్వాసం నిర్వహించారు. అవిశ్వాసంలో 26 మంది కాంగ్రెస్ కౌన్సిలర్ లతో పాటు మరో కౌన్సిలర్ సుజాత కూడా మద్దతుగా నిలిచారు. ధీంతో ఛైర్మన్ గా పెంట రాజయ్య, వైస్ ఛైర్మన్ గా గాజుల ముకేశ్ గౌడ్ పదవులను కోల్పోయినట్లు అయ్యింది. ఛైర్మన్ గా ఉప్పలయ్య, వైస్ ఛైర్మన్ గా సల్ల మహేష్ ల ఎన్నిక లాంఛనమే కాగా కలెక్టర్ నిర్ణయం మేరకు వారి ఎన్నిక జరగవలసి ఉంది. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలి

**జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**




ప్రజాపాలన, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 11 : జిల్లాలో గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో ప్రాథమిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్తో కలిసి గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, మండల అభివృద్ధి ప్రణాళిక, జిల్లా అభివృద్ధి ప్రణాళిక రూపకల్పన పై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా అభివృద్ధి ప్రక్రియను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని, గ్రామపంచాయతీ, మండల, జిల్లా స్థాయిలలో ప్రణాళిక రూపొందించే సమయంలో అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఆయా స్థాయిలలో అవసరాలను గుర్తించి తదనగుణంగా నిధులను కేటాయిస్తూ ప్రణాళికల రూపకల్పన చేయాలని తెలిపారు. పారిశుద్ధ్యం, పాఠశాలలు, అంగన్వాడీలలో ప్రాథమిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బి. శేషాద్రి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా అధికారులు, డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలో సంక్రాంతి సంబరాలు

గోకవరం ప్రజా పాలన జనవరి 11: మండల కేంద్రమైన గోకవరం గ్రామ పంచాయతీ ఆవరణలో పంచాయతీ కార్యదర్శి టంకాల శ్రీనివాసరావు గ్రామ సర్పంచ్ కొమరం శ్రావణి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. బొబ్బెమ్మలు భోగిమంటలతో కోడి పందాలు గంగిరెద్దు ఆటలతో ఎంతో అంగరంగగా సంక్రాంతి పండుగ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ్యోతి. ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు, మాజీ ఎంపీటీసీ పులపర్తి బుజ్జి, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
శుక్రవారం 12, జనవరి 2024

# పిల్లి శాపాలకు ఉట్టి తెగిపడదు..!

పుట్టి ముంచేవారిని ఏమంటారు? మన రాష్ట్రంలో మాత్రం వారిని బీఆర్ఎస్ నాయకులంటారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెల రోజులు నిండకుండానే దానిపై నిందలేస్తున్నారు. అన్నప్రాశన నాడే ఆవకాయ తినమన్నట్టు బీఆర్ఎస్ నాయకులు, వారి అనుయాయుల తీరు ఉంది. ఇంగితం ఉన్నవారెవరూ ప్రభుత్వాన్ని ఇంత తక్కువ వ్యవధిలో ఇలాంటి ప్రశ్నలు వేయరు. తొమ్మిదిన్నరేళ్ల సారు, కారు పాలన రాష్ట్రానికి అంతులేని నష్టాన్ని కలిగించింది. అప్పుల్లో ముంచింది. దొంగలు దోచుకున్న ఇల్లులా ఆర్థిక వ్యవస్థ చిందరవందరయింది. ఎక్కడ ఎంత అప్పో, ఎన్ని ప్రాజెక్టులకు ఎన్ని నెర్రెలిచ్చాయో తెలుసుకుని, ప్రజలకు అర్థం చేయించడానికి కనీసం ఆరు నెలల వ్యవధి అవసరం ఉంటుంది. అలాంటిది కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ 7న సీఎం, మంత్రివర్గ ప్రమాణ స్వీకారం అయిన వెనువెంటనే తొలి మంత్రివర్గ సమావేశం అయింది. ఆరు హామీల్లో రెండు అమలుకు పునాది పడింది. సీఎం ఆరు హామీల ఫైలుపైనే తొలి సంతకం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన రెండు రోజుల్లోనే ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకొచ్చింది. గడీ ముందున్న ఉక్కు కంచె బద్దలైంది. వేలాది మంది ప్రజలు తమ సొమ్ముతో నిర్మితమైన ప్రజాభవన్‌కు వస్తున్నారు. ఇది విస్పష్టంగా కనిపిస్తున్న మార్పు. ఇలాంటి మార్పు, తెలంగాణ వచ్చాక ప్రజలు ఆత్మగౌరవంతో మెలగడం, బీఆర్ఎస్ పార్టీ వారు అసలు సహించలేకపోతున్నారు. ఎటూ తోచక, ఏదో మాట అనాలని కడుపుబ్బరంతో అల్లాడుతున్నారు. అధికారం కోల్పోయారు. అహంకారం అణగిపోవడంతో ఆగం అవుతున్నారు. ప్రజా ప్రభుత్వం శ్వేతపత్రాలతో ప్రజలను అప్రమత్తం చేయడాన్ని సహించలేకపోతున్నారు. కౌంటర్‌గా స్వేదపత్రాలని అంటున్నారు. కాంగ్రెస్ హామీలను 420 అంటున్నారు. బుక్కులు రిలీజ్ చేస్తున్నారు. ప్రజల పక్షాన పోరాటం అంటూ నటిస్తున్నారు. ప్రభుత్వం ఏర్పడిన 30 రోజుల్లోనే హామీల అమలు సాధ్యం అవుతుందా? అప్పట్లో 30 రోజుల్లో ఇంగ్లీష్, తమిళం, మలయాళం సులభంగా నేర్చుకోండి అని పుస్తకాలమ్మేవారు. పాలన అంటే రెపిడెక్స్ కోర్స్ కాదు. ఈ విషయాల గురించి అవగాహన సగటు మనుషులెవరికైనా ఉంటుంది... ఒక్క గత పాలకులు, వారి భజనపరులకు తప్ప. ఇప్పుడు బోనులో నిలబడాల్సిన అనివార్యత వచ్చింది. జనం దృష్టి మరల్చాలి, అందుకే ఈ గగ్గోలు, గందరగోళాలు. నిజం నిప్పులాంటిది బయటపడక తప్పదు. చేసిన అప్పులు, తప్పులు అన్నీ బయటకు వస్తున్నాయి. గద్దె పోయి, గడి దూరమై, దొరల గుండెలు మండుతున్నాయి. నెల రోజుల కాంగ్రెస్ పాలనలో ప్రజల మేలు కోసం పడుతున్న తపన కళ్లముందు కనిపిస్తున్నది. ఆరు నెలల్లో చేయాల్సిన పనులు, సమీక్షలు కేవలం ఒక్క నెలలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది. ముఖ్యమంత్రి సచివాలయంలో అందుబాటులో ఉంటున్నారు. ఎవరైనా మంత్రులను, సీఎంను సులభంగా కలవవచ్చు. మంత్రులు స్వతంత్రంగా తమ శాఖల సమీక్షలు చేసుకుంటున్నారు, నిర్భయంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఎటు చూసినా ప్రభుత్వం ప్రజలలోనే ఉండేందుకు ప్రజాపాలన నిదర్శనంగా నిలుస్తుంది. ఏ మాటకామాట చెప్పుకోవాలి గత ప్రభుత్వం అంటే కేవలం ఇద్దరు లేదా ముగ్గురు మాత్రమే. ఇప్పుడు ప్రభుత్వం అంటే అందరం, మనం అనే భావన ప్రజల్లో వచ్చింది. ఒక గుణాత్మకమైన మార్పు కనిపిస్తున్నది. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రులను వెంటపెట్టుకొని కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలుస్తున్నారు. పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు 60 శాతం నిధుల హామీని కేంద్రం నుంచి పొందారు. ప్రధాని, ఆర్థిక, రక్షణ, హోంమంత్రిని ఇట్లా అందరినీ కలిశారు. పంతాలకు పోవడం లేదు వారెంతా అనే గత పాలకుల అహంకార ధోరణి అసలే లేదు. అన్నిటి కంటే ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు పడ్డాయి. మన రాష్ట్రానికి సరిపడే నమూనా ఆవిష్కృతం అవుతున్నది. ఇదంతా స్ఫటిక సదృశంగా కానవస్తున్న మార్పు. ఇవేవీ అప్పుడే కాంగ్రెస్ పాలనపై 420 బుక్కు రిలీజ్ చేసిన నాయకులకు కనబడటం లేదు, వినిపించడం లేదు. అందుకే ఈ 420 అంటూ సెల్ఫ్ గోల్ చేసుకుంటున్నారు. నెహ్రూ ప్రజాస్వామ్య వారసత్వాన్ని మన రాష్ట్రంలో రేవంత్ కొనసాగిస్తున్నారు. నెహ్రూ విపక్ష సభ్యులు సభలో ఉండాలని కోరుకునేవారు, ఆచరించేవారు. ఇక్కడ రేవంత్ కూడా అసెంబ్లీలో బీఆర్ఎస్ సభ్యులు ఉండాలని, చర్చ చేయాలని చెప్పారు, ఆచరించారు. నాటి బీఆర్ఎస్ పాలకులు సభ నుంచి విపక్ష సభ్యులను నిర్దయగా బయటకు పంపారు. ప్రజాస్వామ్య విలువలకు పాతర వేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించే వారికి, నియంతృత్వపు ధోరణి గలవారికి పొంతన కుదరదు. ఇప్పుడు మన రాష్ట్రంలో జరుగుతున్నదిదే. సంకుచిత మనస్తత్వంతో ప్రభుత్వం ఏర్పడుతుండగానే ఆ ప్రభుత్వం కూలిపోతుందని ప్రకటనలు ఇచ్చారు. ఆరు నెలల్లో ప్రభుత్వం కూలుతుందని జోస్యాలు చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు ఇలా తమ వక్రబుద్ధిని బయట పెట్టుకుంటున్నారు. పిల్లి శాపాలకు ఉట్లు తెగిపడవు. ప్రజాస్వామ్యం నియంతలకు తలవంచదు. ఈ విషయం గత పాలకులు, వారి భజనపరులు గుర్తుంచుకోవాలి. ఏడాది, రెండేళ్ల తర్వాత ప్రభుత్వ పనితీరు బాగా లేకుంటే నిలదీయాలి, హామీలు విస్మరిస్తే ప్రజాక్షేత్రంలో ప్రశ్నించాలి. అంతేగానీ సంకుచితభావాన్ని వ్యక్తీకరిస్తే జనంలో బీఆర్ఎస్‌కు ఉన్న ఆ కాస్త ఇమేజ్ కూడా పోతుంది జాగ్రత్త. చివరి మాట వాస్తవంలో జీవించండి, వాస్తవాలు మాట్లాడండి, ప్రజలలో కలవండి. ప్రభుత్వ పనితీరుపై సద్విమర్శ చేయండి.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
**editor. prajapalana@gmail.com**
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన దినపత్రికలో ప్రచురించబడును**

# మోడీ పాలనలో మహిళల భద్రతకు తూట్లు


దేశానికి గొప్ప బలం మహిళలని తల్లులు, సోదరీమణులు, ఆడపిల్లల అభివృద్ధికి అవసరమైన పథకాలను చేపడతామని..ఇది మోడీ హామీ అని 'స్త్రీ శక్తి మోడీ కథన్' కార్యక్రమంలో పాల్గొనేందుకు ఇటీవల కేరళలోని త్రిసూర్ వెళ్లిన ప్రధాని అన్నారు. ఇంకేముంది మహిళా సాధికారతకు మోడీ ఇచ్చిన హామీ అంటూ మీడియా కథనాలను వండి వార్చింది.అయితే ఈ సందర్భాన్ని మీడియా పండుగ చేసుకుంటుండగానే ప్రధాని లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్న వారణాసిలో ముగ్గురు యువకులు అత్యాచారానికి పాల్పడ్డారు. బనారస్ హిందూ యూనివర్శిటీకి చెందిన 20 ఏళ్ల ఐఐటి విద్యార్థినిపై అత్యాచారం చేసి, వివస్త్రను చేసి వీడియో రికార్డ్ చేసిన వ్యక్తులను రెండు నెలల తర్వాత అరెస్టు చేశారు. బిజెపి నేతృత్వంలోని వారణాసి మహానగర్ ఐటీ సెల్ కన్వీనర్ కునాల్ పాండే, కో-కన్వీనర్ ఎస్. పటేల్, ఐటీ టీమ్ సభ్యుడు అభిషేక్ చౌహాన్ (ఆనంద్) లను అరెస్టు చేశారు. ప్రధాని నియోజకవర్గంలోని అధికార పార్టీ ఐటీ సెల్ రేపిస్ట్ సెల్‌గా మారిపోయింది. **పెద్దల వంచన** : నవంబర్ 1వ తేదీ అర్ధరాత్రి 1:30 గంటల సమయంలో, ఆ విద్యార్థిని తన స్నేహితుడితో కలిసి క్యాంపస్‌లో నడుచుకుంటూ వెళుతుండగా బయటి నుంచి మోటార్ బైక్‌పై వచ్చిన ముగ్గురు ఆమెను బలవంతంగా పొదల్లోకి లాక్కెళ్లి చిత్రహింసలు పెట్టారు. దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మరుసటి రోజే విద్యార్థులు పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. వారం రోజుల్లోనే నిందితుడిని బాలిక గుర్తించినప్పటికీ పోలీసులు ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. కాగా, ముగ్గురు నిందితులు మధ్యప్రదేశ్ వెళ్లి అక్కడి అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి తరఫున ప్రచారం ప్రారంభించారు. తన సొంత నియోజకవర్గంలోనే దారుణమైన లైంగిక వేధింపులు జరిగినా ప్రధాని ఇప్పటి వరకు స్పందించలేదు. తాను బాధితురాలి పక్షాన ఉన్నట్లు తెలిపేలా మోడీ ఎలాంటి సంకేతమూ ఇవ్వలేదు. చర్యా చేపట్టలేదు. గోడీ మీడియా కూడా ఈ విషయాన్ని లోకానికి తెలియకుండా దాచిపెట్టేందుకు పోటీ పడింది. అయితే, కునాల్ పాండే, ఎస్ పటేల్ విమానాశ్రయంలో ప్రధానికి పూలమాలలతో స్వాగతం పలికిన చిత్రాలు సోషల్ మీడియాలో వచ్చాయి. అంతేగాక కునాల్ పాండే ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్, కేంద్రమంత్రులు స్మృతి ఇరానీ, అనురాగ్ ఠాకూర్, బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డాతో ఉన్న ఫోటోలు కూడా బయటపడ్డాయి. నిందితులకు బిజెపి కేంద్ర, రాష్ట్ర నేతలతో సన్నిహిత సంబంధాలున్నట్లు ఈ చిత్రాలు తెలియజేస్తున్నాయి. ఈ రేపిస్టులు హై-సెక్యూరిటీ ప్రధానమంత్రికి దగ్గరయ్యేంతగా కనెక్ట్ అయ్యారనే వాస్తవాన్ని కూడా ఈ చిత్రాలు తెలియజేస్తున్నాయి. ఏ ప్రతిపక్ష నాయకుడి నియోజకవర్గంలోనైనా ఇలాంటి ఘటన జరిగిందంటే మోడీ, యోగి, స్మృతి ఎంత రగడ చేసేవారో ఊహించవచ్చు. నిందితులు ఏదైనా మైనారిటీ వర్గానికి చెందిన వారైతే, వారి మీద ఉగ్రవాద నిరోధక చట్టం ప్రయోగించబడుతుంది. ఈ కేసుకు సంబంధించి మాత్రం పోలీసు వర్గాలు ఎలాంటి ప్రకటన విడుదల చేయలేదు. మీడియా ఈ సంఘటనను కప్పిపెట్టేందుకు ప్రయత్నిస్తోంది. **'సిగ్గుపడే ఘటన**: మే 2023లో మణిపూర్‌లో ఇద్దరు కుకీ మహిళలను వివస్త్రలను చేసి తుపాకీతో చిత్రహింసలకు గురిచేసినప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మౌనం వహించాయి. ఈ వార్త ప్రపంచమంతటా తెలిసి, భారతదేశ ప్రతిష్ట మంటకలిసినంత పనైంది. అప్పుడు పార్లమెంటు వార్షిక సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధానమంత్రి




మాత్రమే అత్యంత సాధారణంగా స్పందించారు. "ఇది 140 కోట్ల మంది ప్రజలు సిగ్గుపడే సంఘటన. దోషులను విడిచిపెట్టేది లేదు" అన్నారు. అల్లర్లు జరిగిన ఎనిమిది నెలల తర్వాత కూడా మణిపూర్‌లో పర్యటించాలని మోడీ అనుకోలేదు. హోంమంత్రి అమిత్ షా ఒక్కసారి మాత్రమే వెళ్లారు. మణిపూర్‌లో వేధింపులకు గురైన మహిళల పట్ల ఉదాసీనత అనేక సందర్భాలలో కొనసాగుతున్నది. **వేటగాళ్ల పక్షమే!**: రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు, బాధితుల నిరసనలు మరో అంకం. ఈ విషయమై ఢిల్లీలో రెజ్లర్లు రెండుసార్లు నిరసన తెలిపినా ప్రభుత్వంలో ఇసుమంత కదలిక కూడా లేదు. యు.పి లోని కైసర్‌గంజ్ ఎంపీ బ్రిజ్ భూషణ్‌పై ఢిల్లీ పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేసినప్పటికీ, ఇప్పటి వరకు అతనిని అరెస్ట్ చేయలేదు. ఒలింపిక్స్‌తోపాటు ప్రపంచ పోటీల్లో భారత్‌కు బంగారు, రజత, కాంస్య పతకాలు అందించిన రెజ్లర్ల ఫిర్యాదులను పట్టించుకోనేలేదు. బ్రిజ్ భూషణ్ లేదా అతని మద్దతుదారులు రెజ్లింగ్ ఫెడరేషన్‌లో ఉండరని అమిత్ షా చేసిన వాగ్దానాన్ని ఉల్లంఘించిన తర్వాత, సాక్షి మాలిక్ రెజ్లింగ్ మ్యాచ్‌ల నుండి వైదొలిగారు. బజరంగ్ పునియా, వినేష్ ఫోగట్ తమ అవార్డులను వెనక్కి ఇచ్చేస్తామన్నా స్పందనే లేదు. అప్పటి వరకు మౌనంగా ఉన్న ప్రధాని మోడీ ఆడపిల్లలను క్రీడా రంగంలో ప్రోత్సహిస్తామంటూ ఇది మోడీ హామీ అంటూ త్రిసూర్‌లో పెద్ద ఉపన్యాసమే ఇచ్చారు. ఉన్నావో బాలికపై అత్యాచారం-హత్య కేసు యు.పి లోనే మరో సంచలనం. 2017లో బిజెపి నేత, ఎమ్మెల్యే కుల్దీప్ సింగ్ సంగర్ 17 ఏళ్ల బాలికను చిత్రహింసలకు గురిచేసి హత్య చేసిన కేసు కూడా ఉంది. రెండేళ్ల తర్వాత రారుబరేలీ కోర్టులో విచారణ నిమిత్తం బాలిక కుటుంబ సభ్యులతో వెళుతుండగా ఐదుగురు వ్యక్తులు ఆమెను అడ్డుకుని నిప్పంటించారు. బాలికకు 90 శాతం కాలిన గాయాలు కాగా, ఆమెను ఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి తరలించినప్పటికీ రక్షించలేకపోయారు. సంగర్‌పై సాక్ష్యం చెప్పినందుకు ప్రతీకారంగా అమ్మాయి తండ్రిని తప్పుడు కేసులో ఇరికించి జైలుకు పంపారు. జ్యుడిషియల్ కస్టడీలో ఉండగానే మరణించాడు. మరో ఘటనలో బాధితురాలు, ఆమె కుటుంబ సభ్యులు ప్రయాణిస్తున్న ప్రమాదంలో బాలిక గాయపడింది. ఆమె బంధువులు ఇద్దరు మరణించారు. దాంతో బాలిక హత్యకు జరిగిన కుట్ర ఇదని ఆరోపించారు. లక్నోలోని ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ నివాసం ఎదుట బాలిక ఆత్మహత్యాయత్నం చేసిన కొద్దిసేపటికే ఈ ఘటన చోటుచేసుకుంది. చివరికి సంగర్‌కి జీవిత ఖైదు పడింది. కానీ ఆ అమ్మాయి అప్పటికే ఈ లోకాన్ని విడిచిపెట్టింది. **రక్తమోడినా కనికరం లేదు**: 2018 జనవరిలో జమ్మూ కాశ్మీర్‌లోని కథువా ఆలయంలో జరిగిన మరో ఘోర ఉదంతం మోడీ అండ్ కో బాధితుల పక్షాన లేదని నిరూపించింది. ఎనిమిదేళ్ల బాలికను నలుగురు పోలీసులతో సహా ఎనిమిది మంది వ్యక్తులు అపహరించి సామూహిక అత్యాచారం చేసి హత్య చేసిన కేసు ఇది. దేవాలయంలో సామూహిక అత్యాచారం జరిగింది. వారం తర్వాత ఇంటికి కిలోమీటరు దూరంలో బాలిక మృతదేహం లభ్యమైంది. ఈ ఘటనకు సంబంధించి ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ కూడా నిరసన వ్యక్తం చేశారు. ఎనిమిది మంది హిందూ నిందితులను అరెస్ట్ చేయడాన్ని నిరసించేందుకు బిజెపి మంత్రులు సిద్ధమయ్యారు. ఆ సమయంలో జమ్మూ కాశ్మీర్ పీపుల్స్ డెమోక్రటిక్ పార్టీ, బిజెపి అధికారంలో ఉన్నాయి. నిందితులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి మంత్రులు లాల్ సింగ్ చౌధురి (అటవీ శాఖ మంత్రి), చందర్ ప్రకాష్ (పరిశ్రమ) ప్రదర్శన నిర్వహించారు. సామూహిక అత్యాచారానికి గురై రక్తమోడుతున్న బాలిక పక్షాన కాకుండా ఆ పసి శరీరాన్ని ఛిద్రం చేసిన రాక్షసుల పక్షాన బిజెపి నిలబడింది. **రేపిస్టులకు పూలమాలలు**: బిల్కిస్ బానో! తన మూడేళ్ల కూతురును కళ్ల ముందే నరికి చంపేస్తుంటే నిస్సహాయంగా చూస్తుండి పోవాల్సి వచ్చింది. 2002 గుజరాత్ అల్లర్ల సమయంలో సామూహిక అత్యాచారానికి గురైనప్పుడు ఇరవై ఒక్క ఏళ్ల బిల్కిస్ బానో ఐదు నెలల గర్భవతి. క్రిమినల్ ముఠా ఆమె కుటుంబంలోని 14 మందిని చంపేసింది. అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి నరేంద్ర దామోదర్ దాస్ మోడీ. ఈరోజు ఆయన ఢిల్లీ పాలనలో చక్రం తిప్పుతుండగా.. బిల్కిస్ బానోపై అత్యాచారం చేసిన నేరంలో జైలుకెళ్లిన 14 మందిని విడుదల చేశారు. 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఆజాదీకీ అమృత్ మహోత్సవ్‌గా జరుపుకుంటున్న సందర్భంగా 14 మంది రేపిస్టులను జైలులో వారి సత్ప్రవర్తనను పేర్కొంటూ విడుదల చేశారు. నిర్దోషులుగా విడుదల చేసేందుకు కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంఘించి నిందితులను విడుదల చేశారని 'ది హిందూ' పత్రిక కూడా రాసింది. నిందితులు హేయమైన నేరానికి పాల్పడ్డారని, వారు దయకు అర్హులు కాదని సిబిఐ చెప్పినా గుజరాతీ అమిత్ షా నేతృత్వంలోని కేంద్ర హోంశాఖ వినలేదు. జైలు నుంచి బయటకు రాగానే బిజెపి సహా సంఘ పరివార్ కార్యకర్తలు పూల మాలలతో స్వాగతం పలికేందుకు సిద్ధమయ్యారు. దహూద్‌కు చెందిన బిజెపి ఎంపీ జస్వంత్ సింగ్ బాబోర్, అతని సోదరుడు, ఎమ్మెల్యే శైలేష్ బాబోర్ ఈ రేపిస్టులలో కలిసి ప్రభుత్వ వేదికను పంచుకున్నారు. బిజెపి ఎవరి పక్షాన ఉందో పదే పదే రుజువవుతూనే వుంది. జర్నలిస్టుతో సహా ఇద్దరిని చంపి, ఇద్దరు మహిళలపై అత్యాచారం చేసి జైలు పాలైన గుర్మీత్ రామ్ రహీమ్‌కు మోడీ నేతృత్వంలోని బిజెపి వత్తాసు పలుకుతోంది. నవంబర్ ఐదు రాష్ట్రాల ఎన్నికలలో రామ్ రహీమ్ చేసిన సేవలకు బిజెపి 21 రోజుల పెరోల్‌ను మంజూరు చేసింది. ఎన్నికలలో డేరా సచ్చా సౌదా, దాని సభ్యుల మద్దతును పొందడానికే ఇదంతా. రాజస్థాన్‌లోని గంగానగర్ జిల్లాలో వారి ప్రభావాన్ని ఉపయోగించుకునేందుకే ఈ పెరోల్. నవంబర్ నుంచి రామ్ రహీమ్‌కు అరడజను సార్లు పెరోల్ మంజూరైంది. భీమా కోరేగావ్ కేసులో స్టాన్ స్వామికి బెయిల్ రాలేదు గానీ హంతకులు, రేపిస్టులు మాత్రం విముక్తి పొందగలిగారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక ధోరణి వల్లే భారతదేశం మహిళల భద్రత విషయంలో బాగా వెనుకబడి ఉంది. భారతదేశం మహిళలకు అత్యంత ప్రమాదకరమైన దేశమని థామ్సన్ రాయిటర్స్ ఫౌండేషన్ (2018) పేర్కొంది. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి మరింత దిగజారింది. దీనికి ప్రధాన కారణం ఆర్ఎస్ఎస్ ముందున్న మనుస్మృతి. సమానత్వాన్ని నొక్కి చెప్పే భారత రాజ్యాంగానికి బదులుగా, "మహిళలు స్వేచ్ఛకు అర్హులు కాదు" అని ప్రకటించే మనుస్మృతిని తీసుకొచ్చేందుకు ఆర్ఎస్ఎస్, బిజెపి ప్రయత్నిస్తున్నాయి. మహిళలకు సభ్యత్వం లేని సంస్థ ఆర్ఎస్ఎస్. ఈ సంస్థ మహిళలకు ఎలాంటి స్వేచ్ఛను ఇవ్వదు. ఆర్ఎస్ఎస్ దృష్టిలో మహిళలు పిల్లలను కనే యంత్రాలు మాత్రమే. ఇంక వారికి రక్షణ ఎక్కడ!

# ఏం కొంటాం.. ఏమి తింటాం!


కొత్త బియ్యం రెక్కలు వచ్చి ఎగిరే
కందిపప్పు కనకంలా కనబడే
పప్పులు నిప్పులాగా తోస్తున్నాయి
పేదవారి బతుకులు రోట్లో రోకలి పోటులా ఉంది.
అల్లము నుంచి బెల్లం వరకు పరుగులే
కొండెక్కి కూర్చున్న కూరగాయలు
ఉప్పు పప్పు నూనెలు మండుతుంటే
అరకడుపులతో జీవితాలు సాగుతున్నాయి.
ఉల్లిగడ్డ తెల్లగడ్డ మార్కెట్లో మాయాజాలంతో
కూరగాయ సంచిలో బరువు తగ్గిపోయే
ఉత్పత్తి కొరతల్లో దళారుల దౌర్జన్యంతో
బడుగు జీవి బతుకుల్లో నిరాశ కమ్ముకొనే.
కూరగాయ దొరక్క ఊరగాయతో తింటూ
నోటి రుచికి తాళం వేసి బిగించారు
ధరల రాకెట్‌ను అందుకొనలేక పోతూ
నవ్వుల మొహాల్లో దు:ఖపు ఛాయలు కనిపించే.
ప్రకృతి అతివృష్టి అనావృష్టి చేస్తుంటే
అరకొర పంటలు పండుతుంటే




ప్రభుత్వాల కార్పొరేట్ విధానాలు ధరలు
సృష్టిస్తుంటే
సామాన్యుడి జేబులు చిల్లులు పడుతుండె.
సగట జీవి సంసారపు చదరంగంలో
పెరుగుతున్న ఇంటి బడ్జెట్ పద్దుల చిట్టాలు
ఆదాయ వ్యయాల వ్యత్యాసాల బ్రతుకుల్లో
మధ్యతరగతి కుటుంబంలో వైకుంఠపాళి ఆటలే.

# చిగురిస్తున్న ఆశలు..

## మెగా డీఎస్సీపై సీఎం హామీ
## జిల్లాలో 289ఖాళీలు



ఆసిఫాబాద్, జనవరి 10: ఉపాధ్యాయ ఖాళీపోస్టులు భర్తీ చేస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటనతో నిరుద్యోగుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఇదివరకే విద్యాశాఖపై సీఎం సమీక్ష నిర్వహించి మూతపడిన బడులను తెరిపిస్తామని ప్రతిపంచాయతీలో ఖచ్చితంగా సర్కారు బడులు ఉండాలని అందుకు అణుగుణంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులన్నింటినీ భర్తీ చేస్తామని ప్రకటించారు. దీంతో జిల్లాలోని బీఈడీ, డీఈడీ పూర్తి చేసిన నిరుద్యోగుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఆరేళ్లుగా నోటిఫికేషన్ లేక ఎదురుచూస్తున్న వారికి మెగా డీఎస్సీ ప్రకటన ఊరటనిచ్చింది. దీంతో అభ్యర్థులు మళ్లీ పుస్తకాలను తిరగేసే పనిలో పడ్డారు. ఎలాగైన ఈసారి జాబ్ చేజిక్కించుకోవాలనే పట్టుదలతో ఉన్నారు.

**ఎన్నికల కారణంగా వాయిదా..** 2017లో నిర్వహించిన టీఆర్టీ తర్వాత ఇప్పటివరకు ప్రభుత్వం డీఎస్సీ నిర్వహించలేదు. గత సెప్టెంబర్‌లో అప్పటి ప్రభుత్వం టీచర్ పోస్టులకు నోటిఫికేషన్ జారీచేసింది. నవంబరు20 నుంచి ఆన్‌లైన్‌లో పరీక్షలు జరగాల్సి ఉండగా ఎన్నికలు రావడంతో వాయిదా పడ్డాయి. కానీ ప్రస్తుత ప్రభుత్వం మెగాడీఎస్సీ ప్రకటన చేయడంతో అభ్య ర్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వేలాది మంది అభ్యర్థులు టెట్ ఉత్తీర్ణత సాధించి డీఎస్సీ కోసం ఎదురు చూస్తున్నారు. జిల్లాలో చాలా పాఠశాలల్లో సింగిల్ టీచర్లతో కోన సాగిస్తున్నారు. ఉన్నత పాఠశాలల్లో డెప్యుటేషన్ ద్వారా సర్దుబాటు చేస్తూ బోధన కొన సాగి స్తున్నారు. గతంలో కొన్నిగ్రామాల్లో విద్యార్థులు తక్కువగా ఉండ దంతో విద్యార్థులను పక్కనున్న పాఠశాలలకు పంపించారు. సీఎం రేవంత్‌రెడ్డి బడిలేనిఊరు ఉండొద్దు, మూసివేసిన పాఠశాలలు తెరి పించాలి అని ఆదేశించడంతో జిల్లా టీచర్ పోస్టులు మరిన్ని పెరిగే అవకాశం ఉంది.

**జిల్లాలో 289టీచర్ పోస్టుల ఖాళీలు..**: జిల్లాలో స్థానిక సంస్థల పరిధిలో 684ప్రభుత్వ పాఠశాలలున్నా యి. ఇందులో 535ప్రాథమికపా ఠశాలలు కాగా, 98 ప్రాథమికోన్నత, 51 ఉన్నతపాఠశాలలు ఉన్నాయి. అన్ని కేటగిరీల్లో కలిపి 2,444 టీచర్ పోస్టులు ఉన్నాయి. ప్రస్తుతం 289 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అధికారిక గణంకాలు వెల్లడిస్తున్నాయి. అయితే ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు చేస్తే ఎస్జీటీ నుంచి స్కూల్ అసిస్టెంట్‌కు పదోన్నతులు కల్పిస్తే మరిన్ని ఎస్జీటీ పోస్టులు పెరిగే అవకాశం ఉంది. దీంతోపాటు 317జీవో రద్దు చేస్తే పోస్టులు పెరుగుతాయి. వేరే జిల్లాల నుంచి కుంరంభీం జిల్లాకు అదనంగా 244మంది ఉపాధ్య యులు వచ్చి విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం 317జీవో రద్దు చేస్తే పోస్టులు పెరిగే అవకాశాలు ఉన్నాయి. జిల్లాలో ప్రస్తుతం 289 పోస్టులు ఖాళీగా ఉండగా అందులో స్కూల్ అసిస్టెంట్ 49,ఎస్జీటీ 214 లాంగ్వేజ్ పండిట్ 24, పీఈటీ2 పోస్టులున్నాయి.జిల్లాలో టీచర్ పోస్టుల కోసం సూమారు 5800 మంది ఎదురు చూస్తున్నారు. నోటిఫికేషన్ విడుదల చేయాలి..

**గండే క్రాంతికుమార్, బీఈడీ అభ్యర్థి, ఆసిఫాబాద్**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మెగా డీఎస్సీ ప్రకటనతో ఉపాధ్యయ పోస్టుల కోసం సన్నద్ధమవుతున్న నిరుద్యోగుల్లో ఆశలు చిగురిస్తు న్నాయి. వెంటనే డీఎస్సీ నోటిఫి కేషన్ విడుదల చేయాలి. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టు లను భర్తీ చేయాలి.

## ప్రజాపాలన దినపత్రిక నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మేయర్ జక్క వెంకట్ రెడ్డి





మేడిపల్లి, జనవరి 11 (ప్రజాపాలన ప్రతినిధి): ప్రజాపాలన దినపత్రిక నూతన క్యాలెండర్ ను గురువారం నాడు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలన దినపత్రిక అనతి కాలములోనే ప్రజల మన్నులను పొందిందన్నారు. ముమ్ముందు ప్రజాపాలన దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరరావు, ఆకుల మహేందర్, గుడి మధుసూదన్ రెడ్డి, అన్య బాలకృష్ణ, జితేందర్ రెడ్డి, చింతల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీల డేటా ఎంట్రీ నీ పరిశీలించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడిపల్లి, జనవరి 11 (ప్రజాపాలన ప్రతినిధి )ఉప్పల్ జిహెచ్ఎంసి కార్యాలయంలోప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీల డేటా ఎంట్రీ నీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ డేటా నీ త్వరగా పూర్తి చేసి అర్హులకు పథకాలను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రైనేజ్ సమస్యలపై జలమండలి అధికారిని కలిసిన మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు



మేడిపల్లి, జనవరి 11 (ప్రజాపాలన ప్రతినిధి) :రామంతాపూర్ డివిజన్ కు సంబందించి డ్రైనేజ్ సమస్యలపై మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు గురువారం ఉప్పల్ జలమండలి కార్యాలయంలో జిఎం సంతోష్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి డ్రైనేజ్ సమస్యలను వివరించారు. ముఖ్యంగా ఇంద్రానగర్ ఢీ-మార్ట్ బ్యాక్ సైడ్ లైన్ మరియు మెట్లగల్లి దగ్గర డ్రైనేజ్ పైప్ లైన్ చేంజ్ చేసి కొత్త పైపులను ఏర్పాటు చేస్తేనే అ సమస్య పరిస్కారమవుతుందని జలమండలి జీఎంకు తెలిపారు.అలాగే శ్రీనగర్ కాలనీ నుంచి ఇంద్రానగర్ శేఖర్ బస్తి వరకు బకెట్ మిషన్ తో డ్రైనేజ్ లైన్ లో పేరుకుపోయిన పూడికని తీయాలని తెలిపారు. గత రెండు సంవత్సరాల నుంచి డ్రైనేజీ సమస్యలను ఎవరు పట్టించుకోవటం లేదని అన్నారు. ప్రతి ఆరు నెలలకు ఒక్కసారి బకెట్ మిషన్ తో డ్రైనేజ్ లైన్ లో పేరుకుపోయిన పూడికని తీయాలని జీఎంను కోరారు. పై సమస్యలపై సానుకూలముగా స్పందించిన జలమండలి అధికారి సాధ్యమైనంత త్వరగా ఈ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి ,సంపత్ రావు ,ఆలే రమేష్ ,మున్న పాల్గొన్నారు.

## సాంకేతిక విద్యా సంస్థలు ఏర్పాటు చేయాలి

**కాంగ్రెస్ అనుబంధ సంఘాలు కలెక్టర్ కు వినతి**



ఆసిఫాబాద్ జిల్లా జనవరి11(ప్రజాపాలన, ప్రతినిధి) : జిల్లాలో సాంకేతిక విద్యాసంస్థలను ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ అనుబంధ యూత్ అధ్యక్షుడు గుండా శ్యామ్, జేఏసీ జిల్లా కన్వీనర్ రమేష్, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు అల్లూరి లోకేష్ లు శుక్రవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనుకబడ్డ జిల్లాలో సాంకేతిక విద్యాసంస్థలను ఏర్పాటు చేయడం వలన అనేకమంది పేద విద్యార్థులకు చదువుకోవడానికి అవకాశం దొరుకుతుందని, జిల్లాలో 128 హై స్కూల్స్ ఉన్నాయని, ప్రతి సంవత్సరం 6425 మంది విద్యార్థులు 10 వా తరగతి పరీక్షలకు హాజరవుతున్నారని అన్నారు. సాంకేతిక విద్యా విధానం జిల్లాలో లేని కారణంగా వేలాదిమంది విద్యార్థులు కరీంనగర్, వరంగల్, హైదరాబాద్,లాంటి ప్రాంతాలకు వెళ్లి రూ లక్షలు ఖర్చు చేస్తున్నారని, ఆర్థికంగావెనకబడిన ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనార్టీ, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని జిల్లాలోని వారి సమీక శిక్షణ సంస్థ ఐటిఐ, పాలిటెక్నిక్, అగ్రికల్చర్, విప్లమా లాంటి కోర్సులు ఏర్పాటు చేయాలని కోరారు. కలెక్టర్ వెంటనే స్పందించిన తిర్యాని మండల కేంద్రంలో 2 కోట్లతో పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్, ఎండి ముజంబిల్, ఎన్నం శ్రీకాంత్, రసీద్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ జిల్లా స్థాయి సమావేశం






మంచిర్యాల టౌన్, జనవరి 11, ప్రజాపాలన : మంచిర్యాల సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం సిపిఐ జిల్లా సమితి సమావేశం బెల్లంపల్లి సిపిఐ మండల కార్యదర్శి బోంతల లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవెన శంకర్ పాల్గొని రాష్ట్ర జాతీయ రాజకీయ పరిస్థితులపై ఈ నెల 2 ,3 తేదీల్లో జరిగిన రాష్ట్ర కార్యవర్గం రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను జిల్లా సమితి సభ్యులకు వివరించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ గత జిల్లా కౌన్సిల్ నుండి ఈ రోజు వరకు జరిగిన జిల్లా పార్టీ కార్యక్రమాల రిపోర్టు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు జిల్లా కార్యవర్గ సభ్యులు జిల్లా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



















# ఎమ్మెల్సీ పదవిపై అద్దంకి దయాకర్ ఆశలు



నల్గొండ, జనవరి 11,: తెలంగాణ శాసన సభలో ఎమ్మెల్యేల బలా బలాలను పరిగణలోకి తీసుకుంటే అధికార కాంగ్రెస్ రెండు ఎమ్మెల్సీ స్థానాలను దక్కించుకునే వీలుంది. వాస్తవానికి తెలంగాణ శాసన మండలిలో ప్రస్తుతానికి వివిధ కోటా లు కలిపి ఆరు స్థానాలు ఖాళీగా ఉ న్నాయి. ఇందులో సునా యసంగా కైవసం చేసుకునే వాటిలో ఎమ్మెల్యే కోటా, గవర్నర్ నామినేటెడ్ కోటాలో ఉన్నాయి. పట్టభద్రుల నియోజక వర్గం ఎమ్మెల్సీ పదవి దక్కాలంటే మూడు జిల్లాల పరిధిలోని పట్టభద్రుల మనసు చూరగొని ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొనాల్సి ఉ ంటుంది. ఈ కారణంగానే పైసా ఖర్చులేని గవర్నర్ నామినేటెడ్ కానీ, ఎమ్మెల్యే కోటాలో జరిగే ఎన్నిక ద్వారా కానీ ఎమ్మెల్సీ పదవులు పొందాలని పట్టుదలతో ఉన్నారు. రెండు ఎమ్మెల్సీ పదవుల్లో ఒకటే ముస్లిం మైనారిటీలకు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తుందట. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో స్వీప్ చేయాలని కాంగ్రెస్ భావిస్తోంది. అయితే ముస్లిం మైనా రిటీ ఓట్లు కీలకం కానున్నాయి. ప్రస్తుత శాసనసభలో కాంగ్రెస్ నుంచి ముస్లిం మైనారిటీ ఎమ్మె ల్యేలు ఎవరూ లేరు. అటు శాసన మండలిలో కూడా కాంగ్రెస్ నుంచి ముస్లిం మైనారిటీలు ఎవరు లేరు. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ముస్లిం మైనారిటీని తీసుకుని మంత్రివర్గంలో కూడా ముస్లిం మైనారిటీలకు స్థానం భర్తీ చేయాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తుందట. కాంగ్రెస్ నుంచి భర్తీ కానున్న రెండు ఎమ్మెల్సీ స్థానాలకు ఆశావహులు అధిక సంఖ్యలో ఉ న్నారు. అయితే ఒక స్థానాన్ని ముస్లిం మైనారిటీకి కేటాయి స్తుండగా, మరో స్థానంపైనే అందరు ఆశలు పెట్టుకున్నారు. ఈ ఎమ్మెల్సీ పదవు భర్తీలో అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లు త్యాగం చేసిన వారికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలన్న డిమాండ్ వినిపిస్తోంది. వీరితోపాటు గత ఎన్నిల్లో ఓటమి పాలైన వివిధ సామాజిక వర్గాలకు చెందిన నాయకులు ఎమ్మెల్సీ పదవిని ఆశిస్తున్నారు. వీరిలో అద్దంకి దయాకర్ ముందు వరసలో ఎమ్మెల్సీ రేసులో ఉన్నారట. తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 2014, 2018, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారు. అద్దంకి దయాకర్ 2023 ఎన్నికల్లోనూ టికెట్ ఆశించారు. ఎమ్మెల్సీ పదవి ఇస్తామని అధి నాయకత్వం ఇచ్చిన హామీతోనే తన టికెట్ ను త్యాగం చేశారట. దీంతో బీఆర్ఎస్ నుంచి వచ్చి కాంగ్రెస్ లో చేరిన మందుల సామేలుకు ఆ టికెట్ ఇవ్వగా ఆయన ఘన విజయం సాధిం చారు. ఎమ్మెల్సీ ఖాళీలను భర్తీ చేసేం దుకు షెడ్యూలు విడుదలైంది. జన వరి 29వ తేదీన ఎన్నిక జరగ నుండడంతో ఆశావహులు తమ ప్రయత్నాలకు పదును పెట్టారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన వారిలో షబ్బీర్ అలీ, ఫిరోజ్ ఖాన్, అజారుద్దీన్, సంపత్, మధు యాష్కీ గౌడ్ వంటి నాయకులు వీరిలో ఉ న్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి పటేల్ రమేష్ రెడ్డి కూడా రేసులో ఉన్నారు. సూర్యాపేట టికెట్ ను పటేల్ రమేష్ రెడ్డి ఆశించారు. ఎమ్మెల్సీ పదవి ఇస్తామని బుజ్జగించి ఆ టికెట్ ను మాజీ మంత్రి దామోదర్ రెడ్డికి ఇచ్చారు. రమేష్ రెడ్డి కూడా రేవంత్ రెడ్డికి అనుచరుడుగా కొనసా గుతు న్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రధాన అనుచరుడిగా ఉన్న అద్దంకి ద యాకర్.. ఏఐసీసీ లో కీలకంగా ఉ న్న కొప్పుల రాజుతో తన ప్రయ త్నాలను ముమ్మరం చేశారట. దీంతోపాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కోమటిరెడ్డి బ్రదర్స్ కూడా దయాకర్ అభ్యర్థిత్వం పట్ల సాను కూలంగా ఉన్నారట. శాసన మం డలిలో బలమైన ప్రతిపక్షంగా ఉ న్న బీఆర్ఎస్‌ను ఎదుర్కోవడంలో అద్దంకి కీలకంగా ఉంటారని పార్టీ భావిస్తోందట. తన ప్రభుత్వంలో అన్ని అంశాల పట్ల అవగాహన కలిగిన వారికి ప్రాధాన్యం ఇచ్చేందుకు రేవంత్ రెడ్డి ప్లాన్ చేస్తున్నారట. ఇందులో భాగంగానే అద్దంకిని తన టీంలో చేర్చుకు నేందుకు ఎమ్మెల్సీ ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారట. ఈ నేపథ్యంలో అద్దంకి దయాకర్ పేరు రేసులో ముందున్నదని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఒక వేళ ఆయన అభ్యర్థిత్వానికి ఏఐసీసీ నాయకత్వం గ్రీన్ సిగ్నల్ ఇస్తే, ఉ మ్మడి నల్గొండ జిల్లాకు ఎమ్మెల్సీ పదవి దక్కినట్టవుతుంది..

# ఎడారిలా కడెం ప్రాజెక్టు



అదిలాబాద్, జనవరి 11,:నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టు మరోసారి వార్తాల్లోకి హాట్‌టాపిక్ అవుతోంది. అప్పుడూ ఇప్పుడూ ప్రజలకు మాత్రం టెన్షన్ తప్పడం లేదు. ఈ ప్రాజెక్టు నీటి మట్టం రోజురోజుకీ తగ్గుతోంది. ఇదే ఇప్పుడు ప్రజలక ఆందోళనకు కారణమవుతోంది. కడెం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 700 అడుగులు, నిల్వ సామర్థ్యం 7.603 టిఎంసిలు. ప్రస్తుత నీటి మట్టం 683.175 అడుగులు ఉంటే 3.992 టిఎంసిలు నీరు నిల్వ ఉంది. 7నెలల కిందట భారీ వర్షాలతో కడెం ప్రాజెక్టు నిండిపోయి గేట్లు తెరుచుకోక వరద గేట్లపై నుంచి పారింది. కడెం ప్రాజెక్టు కూలిపోతుందని అందరు భయాందోళనకు గురయ్యారు. స్థానికులు హ్యాండిల్ ద్వారా గేట్లు ఎత్తారు. అలా ఎట్టకేలకు పెద్ద ప్రమాదం తప్పింది. అధికారులు ప్రత్యేక ఇంజనీర్లతో గేట్లకు మరమ్మతులు చేపట్టారు. తర్వాత 15వ గేటు వద్ద కౌంటర్ వెయిట్, రోప్ తెగి పడిపోవడంతో లీకేజీతో నీళ్ళు వృథాగా పోయాయి. ఇప్పుడు మాత్రం ప్రాజెక్టులో సరిపడా నీళ్లు లేక రైతులు టెన్షన్ పడుతున్నారు. ఈ యేడాది కడెం ప్రాజెక్టులో నీళ్ళు లేకపోవడంతో అధికారులు కాలువలోకి నీళ్లు వదలేకపోతున్నారు. దీంతో ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రాజెక్టులో నీళ్ళు లేకపోవడంతో ఇరిగేషన్ అధికారులు రబీ సీజన్‌కు కడెం నుంచి కాల్వలకు నీటిని విడుదల చేయడం లేదని రైతులు వాపోతున్నారు. కడెం పంప్ హౌస్ నుంచి పెంబి, కడెం, ఖానాపూర్, దస్తూరాబాద్, జన్నారం ప్రాంతాలకు మిషన్ భగీరథ నీటిని పంపింగ్ చేయడం వల్ల తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉన్న నీటి మట్టం 683 అడుగులకు డెడ్ స్టోరేజీ స్థాయికి చేరుకుంటే గేట్ల లీకేజీ వల్ల కొంత నీరు దిగువకు ప్రవహిస్తోంది. కొంతమంది రైతులు పంటలు కాపాడుకోవడానికి బోర్లు, బావులపై ఆధారపడతారు. ఎలాంటి నీటి సోర్స్ లేని రైతులు పంటలు వేయలేకపోతున్నారు. ప్రాజెక్టు కెనాల్ ద్వారా నిర్మల్, మంచిర్యాల జిల్లాల్లోని 68వేల ఎకరాల ఆయకట్టుకు ఏటా సాగునీరు అందుతోంది. కడెం ప్రాజెక్టులో రోజురోజుకు నీటి మట్టం తగ్గుముఖం పట్టడంతో రబీ సాగుకు సాగునీరు అందడంలేదని అయకట్టు రైతులు వద్ద గోడు వెల్లబోసుకున్నారు. శ్రీరాం సాగర్ ప్రాజెక్టు కాలువను కడెం కాలువకు అనుసంధానం చేస్తే స్థానిక రైతులకు మేలు జరుగుతుందన్నారు. ఈ కడెం ప్రాజెక్ట్ కెనాల్ కడం, జన్నారం, దండేపల్లి, లక్సెట్టిపెట్, మంచిర్యాల మండలాల్లోని ఎడమ కాల్వ కింద 66,450 ఎకరాలు, కుడి కాలువ కింద 1,700 ఎకరాలకు నీరందించేందుకు ప్రణాళిక రూపొందించారు. కానీ లీకేజీలు ఇతర కారణాలతో దాని ఆయకట్టు తగ్గింది. ఇరిగేషన్ అధికారులు ఈ వేసవిలో ప్రాజెక్టు, గేట్లకు మరమ్మతులు చేపట్టాలని, ఎడమ కాల్వకు మరమ్మతు పనులు చేపట్టాలని, తద్వారా లీకేజీలు అరికట్టడంతోపాటు పూర్తిగా సాగునీరు అందే అవకాశం ఉంటుందని రైతులు చెబుతున్నారు. ఈ వేసవిలోనే మరమ్మతు చేస్తే వచ్చే వర్షాకాలంలో ఎంతటి పెద్ద వరద వచ్చినా డ్యాంకు ప్రమాదం ఉండదని రైతులు, స్థానికులు అంటున్నారు. ఈ విషయంపై అధికారులు మాత్రం ఎలాంటి సమాధానం చెప్పడం లేదు. గత వర్షకాలంలో కడెం ప్రాజెక్టు ప్రమాదంపై మీడియాతో మాట్లాడారని ఓ అధికారికి నోటీసులు వచ్చాయి. అప్పటి నుంచి ఏ అధికారి కూడా ప్రాజెక్టు గురించి వాయిస్ ఇవ్వడం లేదు. మరీ దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి.

# గ్రామ పంచాయితీల్లో సర్కార్ బడి



వరంగల్, జనవరి 11,:తెలంగాణలోని ప్రతి గ్రామపంచాయతీలో వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలలు ఏర్పాటు కానున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ బడులు లేని గ్రామపంచాయతీల్లో 2024–25 విద్యాసంవత్సరంలో కొత్తగా పాఠశాలలను ఏర్పాటు చేయనున్నారు. ఆ పాఠశాలల్లో తాత్కాలికంగా విద్యా వాలంటీర్లను నియమించి.. పాఠాలు బోధిం చనున్నారు. ఈ మేరకు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం జనవరి 9న పాఠశాల విద్యాశాఖ కమిషనరేట్‌లో సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా రంగారెడ్డి డీఈవో సుశీందర్ రావుతో ఫోన్‌లో మాట్లాడి అవసరమైన చోట్ల వచ్చే విద్యాసంవత్సరంలో పాఠశాలలను ప్రారంభించడంలో సమస్యల గురి ంచి ఆరా తీశారు. ఎస్‌సీఈఆర్‌టీకి పైరవీల ద్వారా ఉపాధ్యాయులు వస్తున్నారని, ఇక నుంచి దరఖాస్తులు స్వీకరించి.. ప్రతిభ ఆధారంగా నియమించుకోవాలని ఆయన స్పష్టం చేశారు. విద్యాశాఖకు సంబంధించిన కోర్టు కేసులు సకాలంలో పరిష్కా రమయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కోర్టు ధిక్కరణ వరకు పరిస్థితి వచ్చేలా నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో 'మన ఊరు– మన బడి' కింద పాఠశాలల్లో కొనసాగుతున్న పను లు, ఖర్చుచేసిన నిధులు, తదితర పూర్తి వివరాలను సేకరించి సిద్ధంగా ఉంచుకోవాలని అధికా రులను వెంకటేశం ఆదేశించారు. ఈ కార్యక్రమంపై త్వరలో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహిస్తారని ఆయన చెప్పినట్లు తెలిసింది. సమావేశంలో పాఠశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ రాధారెడ్డి, ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ కృష్ణారావు తదితరులు పాల్గొ న్నారు. విద్యాశాఖపై డిసెంబరు 30న సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్యా వ్యవస్థలోని సమస్యలపై అధికారులతో చర్చించిన సంగతి తెలసిందే. టీచర్ల బదిలీలపై ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరపాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఖాళీలుగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థులు లేరనే సాకుతో మూసే సిన బడులను మళ్లీ తెరిపించాలని రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఎంత మంది విద్యార్థులు ఉన్నా.. బడి నడవాల్సిందేనని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామ పంచాయతీలో బడి ఉండాల్సిం దేనని అన్నారు. బడి లేని కారణంగా విద్యార్థులు చదువులకు దూరం కావొద్దని, చదువుల కోసం వేరు గ్రామాలు, పట్టణాలకు పోయే పరిస్థితులు ఉండొద్దని పేర్కొన్నారు. ఇందుకోసం మెగా డీఎస్సీ వేయాలని, అందుకు అనుగుణమైన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మన ఊరు–మన బడి కార్యక్రమంలో పెండింగ్ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు, ట్రాన్స్‌ఫర్లలో ఉన్న సమస్యలు, అవాంతరాలపై ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో చర్చించి నిర్ణయాలు తీసుకోవాలని, ప్రత్యామ్నాయ మార్గాలను ఆలోచించాలని సూచిం చారు. విద్యాలయాలకు పారిశ్రామిక కేటగిరీ కింద విద్యుత్ బిల్లులు వసూలు చేయకుండా.. అందుకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని ఆదేశిం చారు. తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష నిర్వహణకు విద్యాశాఖ సన్నాహాలు చేస్తోంది. విద్యాశాఖపై సీఎం సమీక్షలో ఈ అంశం చర్చకు వచ్చింది. ప్రభుత్వ ఉపాధ్యా యులకు ప్రమోషన్లు కల్పించడానికి టెట్ అనివార్యమని అధికారులు సీఎంకు తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు పదోన్నతి పొందాలంటే టెట్ ఉత్తీర్ణులు కావడం తప్పనిసరి. ఈ మేరకు ప్రభుత్వం తుది నిర్ణయానికి వచ్చింది. దీంతో వీలైనంత త్వరగా టెట్ నిర్వహించాలని సీఎం ఆదేశించినట్టు అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్‌లో ఈ పరీక్ష నిర్వహించే అవకాశాలు కన్పిస్తున్నాయి. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రస్తుతం 1.03 లక్షల మంది ఉపాధ్యాయులు ఉన్నారు.

# సూర్యపేటలోనూ... అవిశ్వాసాలు...



నల్గొండ, జనవరి 11,: ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా మున్సిపాలిటీల్లో అవిశ్వాస తీర్మానాల కాలం నడుస్తోంది. బీఆర్ఎస్ పార్టీపై మరో మున్సిపాలిటీలో అవిశ్వాస తీర్మానం కత్తి వేలాడుతోంది. ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని 19 మున్సిపాలిటీల్లో అవిశ్వాసాలతో సంబంధం లేకుండానే, అసెంబ్లీ ఎన్నికల ముందే మున్సిపల్ ఛైర్మన్లు, కొందరు కౌన్సిలర్లు గులాబీ కండువాలు పక్కన పడేసి కాంగ్రెస్ కండువాలు కప్పుకోవడంతో.. చౌటుప్పల్, చిట్యాల దేవరకొండ మున్సిపాలిటీలు కాంగ్రెస్ ఖాతాలో చేరిపోయాయి. ఇప్పటికే నల్గొండ మున్సిపల్ ఛైర్మన్ పై కాంగ్రెస్ పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. వారంలోపే నల్గొండకు కాంగ్రెస్ నుంచి కొత్త మున్సిపల్ ఛైర్మన్ రానున్నారు. ఇక నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని నందికొండ మున్సిపాలిటీలో అవిశ్వాసం హైకోర్టు స్టేతో వాయిదా పడింది. ఇప్పుడు మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సూర్యాపేట నియోజకవర్గంలోని సూర్యాపేట మున్సిపాలిటీ వంతు వచ్చింది. మున్సిపల్ ఎన్నికల నాటికి సూర్యాపేట మున్సిపాలిటీ జనరల్ మహిళకు రిజర్వు అయ్యింది. 48 మంది వార్డు కౌన్సిలర్లు ఉన్న సూర్యాపేట మున్సిపాలిటీ ఛైర్ పర్సన్ పోస్టు కోసం జనరల్ విభాగానికి చెందిన పలువురు మహిళా కౌన్సిలర్లు ఆశ పెట్టుకున్నారు. ఈ మేరకు కొంత ఖర్చులు పెట్టుకుని ఏర్పాట్లు కూడా చేసుకున్నారు. ఇతర కౌన్సిలర్ల మద్దతు కూడగట్టారు. అనూహ్యంగా, అప్పటి మంత్రి జగదీష్ రెడ్డి అన్నీ తానై వ్యవహరించి జనరల్ మహిళలకు చెందాల్సిన మున్సిపల్ ఛైర్ పర్సన్ పీఠాన్ని ఎస్సీ మహిళకు కట్టబెట్టారు. ఇలా.. పెరుమాళ్ల అన్నపూర్ణ ఛైర్ పర్సన్ గా పీఠం ఎక్కారు. దీంతో పదవులు ఆశించిన కౌన్సిలర్లు తీవ్ర నిరాశకు లోనై లోలోన రగిలిపోయారు. అప్పటి మున్సిపల్ , ఐటీ శాఖా మంత్రి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో ఛైర్ పర్సన్ అభ్యర్థిత్వం ఖరారు కావడం, బీఆర్ఎస్ అధికారంలో ఉండడం వంటి కారణాలతో మిన్నకుండి పోయారు. ఇప్పుడు పరిస్థితి మారింది. రాష్ట్రంలో అధికారం మారింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ మొన్నటి ఎన్నికల్లో అధికారాన్ని హస్తం గతం చేసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థల్లో ముఖ్యంగా మండల పరిషత్తుల్లో ఎంపీపీ పదవులకు, మున్సిపాలిటీల్లో ఛైర్మన్ పదవులకు అవిశ్వాసాలు పెడుతుండడంతో సూర్యాపేట కౌన్సిలర్లకూ ధైర్యం వచ్చింది. వాస్తవానికి బీఆర్ఎస్ కౌన్సిలర్లే అధికంగా ఉన్న సూర్యాపేట మున్సిపాలిటీలో పార్టీ కౌన్సిలర్లు, పార్టీకి చెందిన ఛైర్ పర్సన్, వైస్ ఛైర్మన్లపై అవిశ్వాస తీర్మానానికి కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. సూర్యాపేట మున్సిపాలిటీలోని 48 మంది కౌన్సిలర్లలో 36 మంది కౌన్సిలర్లు అవిశ్వాసం పెట్టాల్సిందేనన్న ఏకాభిప్రాయానికి వచ్చినట్లు చెబుతున్నారు. ఈ దశలో ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి జోక్యం చేసుకుని అడ్డుకునే ప్రయత్నం చేసినా వెనక్కి తగ్గకుండా అవిశ్వాస తీర్మానానికి కట్టుబడి ఉండాలన్న నిర్ణయానికి వచ్చారని సమాచారం. అవిశ్వాస తీర్మానం కోరుతున్న 36 మంది కౌన్సిలర్లలో మెజారిటీ బీఆర్ఎస్ కు చెందిన వారే కావడం గమనార్హం. ఒక వేళ పార్టీ ఒప్పుకోకపోతే ఏక మొత్తంగా పార్టీ మారే ఆలోచనలో కూడా ఉన్నారని సమాచారం అందుతోంది. దీంతో సూర్యాపేట మున్సిపల్ ఛైర్ పర్స్, వైస్ ఛైర్మన్ మార్పు అనివార్యంగా కనిపిస్తోందన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అవిశ్వాస తీర్మానం నెగ్గాక, తొలి రిజర్వేషన్ ప్రకారం జనరల్ మహిళకు ఛైర్ పర్సన్ పోస్టు, మరో ఎస్సీ కౌన్సిలర్ వైస్ ఛైర్మన్ పోస్టులకు ఎన్నుకోవాలన్న సూత్రప్రాయం అంగీకారం కూడా ఈ 36 మంది కౌన్సిలర్ల మధ్య కుదిరిందని తెలుస్తోంది.

# జి వి అకాడమి పాఠశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు




మధిర జనవరి 11 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో జీవి అకాడమీ పాఠశాలలో ఘనంగా సంబరాలు జరుపుకున్న పాఠశాల సిబ్బంది విద్యార్థులు తెలంగాణ ప్రభుత్వం నేటినుండి పాఠశాలలకు సంక్రాంతి సెలవలు ప్రకటించటంతో మధిర జి వి అకాడమీ పాఠశాల లో ముందుగానే అనగా ఈ రోజు సంక్రాంతి సంబరాలు ను ఘనంగా జరుపుకున్నారు ముందుగా ఈ సంబరాలను పాఠశాల ఛైర్మెన్ గోపీచంద్ వెంపటి ప్రారంభించి మాట్లాడారు. మన సంస్కృతి సంప్రదాయాలకు రేపటి తరం వారికీ తెలియ చేసే విధంగా విద్యార్థులందరు మన సాంప్రదాయ దుస్తులు ధరించి రావటం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది అన్నారు విద్యార్థులకు ఉపాధ్యాయులకు అందరికి సంక్రాతి సంబరాలు తెలియ చేశారు .ముందుగా బొమ్మల కొలువు ఏర్పాటు చేసి బోగి మంటలు వేసి విద్యార్థులు కు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. చిన్నారులకు భోగి పండ్ల కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు పతంగులు ఎగర వేసి ఆనందాన్ని వ్యక్తం చేశారు .చిన్నారులు గంగిరెద్దులు, హరిదాసులు , గోదాదేవి వేసా ధారణతో ఎంతగానో అలరించారు తదనంతరం సంస్కృతి క కార్యక్రమాలు ఎంతగానో అలరించారు . ఈ కార్యక్రమము లో ప్రిన్సిపాల్ టి .శ్రీనివాసరావు ,జోనల్ హెడ్ సాదినేని రాజేశ్వరి , బ్రాంచ్ హెడ్ ఎండి నహర్ సుల్తానా ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జడ్.పి.హెచ్.ఎస్ మడుపల్లిలో ఘనంగా ముగ్గుల పోటీలు



మధిర జనవరి11 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో జెడ్ పి హెచ్ ఎస్ మడిపల్లి స్కూల్ నందు ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలుఈరోజు జరిగిన ముగ్గుల పోటీలను జడ్పీహెచ్ఎస్ మడుపల్లి ప్రధానోపాధ్యాయులు శ్రీ సి హెచ్ సాధు సమాధానం ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు నియమాలు వివరించి, ముగ్గుల పోటీలు మన తెలుగువారి సాంప్రదాయమని మరియు వాటిని కొనసాగించుట మన బాధ్యత అని వారు తెలిపారు ఉపాధ్యాయులు కే. కృష్ణయ్య పి. కిషోర్ బి. చైతన్య పోటీలను నిర్వహించారు. న్యాయ నిర్ణీతలుగా టీ జ్యోతిర్మయి బి రాణి జే యెహోషువ వ్యవహరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తోట నరసింహారావు, భూసా కోటేశ్వరరావు, కంచిపోగు ఆదాము ఎస్. రామిరెడ్డి, కే బాబురావు, సూర్య ప్రకాశరావు, సిహెచ్ చిట్టిబాబు విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ఆనందంగా ఉత్సాహంగా వివిధ రంగులతో రంగవల్లులను అలంకరించారులి

# వరుస పులులు మృతి వెనుక...

అదిలాబాద్, జనవరి 11:దట్టమైన అడవులకు ప్రసిద్ధి చెందిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కాగజ్ నగర్ లో ఇటీవల రెండు పులులు మృతి చెందడం కలకలం రేపింది. ఆ రెండు పులుల్లో ఓ ఆడ పులి, మగ పులి ఉండటం విశేషం. అయితే అవి మహారాష్ట్ర నుంచి సంతానోత్పత్తి కోసం వచ్చాయని, ఆధిపత్య పోరు వల్లే మగ పులులు వాటిని చంపేసి ఉంటాయని అటవీశాఖ అధికారులు మొన్నటి వరకు అనుకున్నారు. కానీ క్షేత్ర స్థాయిలో వారు దర్యాప్తు చేస్తుంటే నమ్మలేని నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. కాగజ్ నగర్ ప్రాంతంలో ఎన్నడూ ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకపోవడంతో.. ఇంతకీ ఏం జరిగి ఉంటుంది అనే ఆసక్తి రాష్ట్ర వ్యాప్తంగా నెలకొంది. కాగజ్ నగర్ పట్టణానికి అత్యంత సమీపంలో ఉన్న దరిగాం అటవీ ప్రాంతంలో బురద మామిడి పరిసరాల్లో గత శనివారం రెండు సంవత్సరాల వయసు ఉన్న ఒక ఆడ పులి, ఆరు సంవత్సరాల వయసు ఉన్న ఓ మగ పులి సోమవారం మృతి చెందాయి. పులుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో వరుసగా రెండు పులులు అత్యంత అనుమానాస్పదస్థితిలో మృతి చెందడం అటవీ శాఖ అధి కారులను కలకలా నికి గురి చేసి ంది. ఆధిపత్య పోరు వల్లే అవి చనిపోయి ఉంటాయని అధికారులు ఇప్పటవరకు ఓ నిర్ధారణకు వ చ్చారు. కానీ వారి లోతు దర్యాప్తులో వెలుగు చూస్తున్న విషయాల ఉగ్రాణంతి కలిగి స్తున్నాయి.పులులు చనిపోయిన తీరు అను మానాస్పదంగా ఉన్న నేపథ్యంలో అటవీశాఖ అధికారులు విషప్ర యో గం అనే కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నా



రు. అయితే అది ఇప్పుడు నిజమవుతున్నదని.. పరిస్థితులు కూడా అదే విధంగా కనిపి స్తున్నా యని వారు అం టున్నారు. పులులు ఎలా చనిపో యాయి అనే కోణంలో అటవీ శాఖ అధికారులు ప్రాథమి కంగా ఇప్పటికే ఆధారాలు సేకరించారు. మగ పులి కళేబరం సమీపంలోనే ఒక చిద్రమైన స్థితిలో ఆవు కళేబరం పడి ఉంది. అయితే అధికారులు ఆవును చంపి, దాని మాంసాన్ని తిన్న తర్వాత పులి చనిపోయి ఉంటుందని మొదట్లో ఒక అంచనాకు వచ్చారు. అయితే ఆవు కళేబరాన్ని కొంతమంది పథకం ప్రకారం విషపూరితం చేసి ఉంటారని, ఆ మాంసం తినడం వల్లే పులి మృతి చెంది ఉంటుందని భావిస్తున్నారు. అంతేకాదు మగ పులి మెడకు ఉచ్చు ఉండడాన్ని అటవీ శాఖ అధికారులు గుర్తించారు. అంతేకాదు ఎన్టీసీఏ సభ్యుల సమక్షంలో పులులు, ఆవుకు సంబంధించిన అవయవ భాగాలను సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్ కు తరలించినట్టు అటవీశాఖ అధికారులు చెబుతు న్నారు. ఆడ పులిని ఆధిపత్య పోరు లో వేరే మగపులి చంపి ఉంటుందని అధికారులు ఒక అంచనాకు వచ్చారు. కాగా పోస్టుమార్టం అన ంతరం పులుల కళేబరాలను అటవీ శాఖ అధికారులు దహనం చేశారు. అయితే కాగజ్ నగర్ తనానికి సమీపంలో ఉన్న దరిగాం అటవీ ప్రాంతంలోని బురద మామిడి పరిసర ప్రాంతాల్లో మూడు కూనలతో పాటు ఒక పెద్ద ఆడపులి సంచరిస్తున్నట్టు సమాచారం. గతంలో పులుల ఆనవాళ్ళను అటవీశాఖ అధికారులు గుర్తించారు కూడా. అయితే ఈ ఆడ పులి కుటుంబం తరచూ జనావాసాలకు వచ్చి వెళుతూ ఉండడం, గతంలో కాగజ్ నగర్ పరిసర ప్రాంతాలకు రావడం సంచలనాన్ని సృష్టించింది. ఇక ఈ సమూహంలోని ఏదో ఒక పులి పశువులపై వరుసగా దాడులు చేసి చంపేస్తుండడంతో.. పరిసర గ్రామాల రైతులు అటవీ శాఖ సిబ్బందికి ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో అటవీ సిబ్బంది పశువుల సంచాలని ఈ క్రమంలో అటవీ సిబ్బంది పశువుల సంచారాన్ని నిరోధించేందుకు తీవ్రంగా ప్రయత్నించారు.. అంతేకాదు అడవుల్లోకి మేతకు వెళ్లడానికి కూడా కట్టడి చేశారు. దీంతో పశువులకు గ్రాసం లభించక పాల ఉత్పత్తి తగ్గిపో యింది. పశువులు కూడా బక్కచి క్కడం ప్రారంభమైంది. దీంతో గ్రామస్తులు అటవీ శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో పెద్ద పులులు లేకుంటే తమకు ముప్పు ఉ ండదని భావించారు. అందులో భాగంగానే ఒక ఆవు కళేబరానికి విషాన్ని పూసి.. పులికి ఎరగా వేశారని.. దాన్ని తిన్న పులి చనిపోయిందని అధికారులు ఒక అంచనాకు వచ్చారు..ఇక కాగజ్ నగర్ డివిజన్ పరిధిలోని కడంబా అటవీ ప్రాంతంలో కూడా పులుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. గత 8 సంవత్సరాలుగా పులుల సంచారం ఎక్కువైంది. ముఖ్యంగా మహారాష్ట్రలోని తడోబా నుంచి ప్రాణహిత పరివాహక ప్రాంతంలో ఉన్న కడంబ అడవుల్లోకి పులులు సంచరిస్తున్నాయి. వాటి రాకపోకలు కూడా పెరిగాయి. ఈ క్రమంలో వాటి కదలికలను నిత్యం పర్యవేక్షించాల్సిన అధి కారులు నామ మాత్రంగా వ్యవ హరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. పైగా కాగజ్ నగర్ డివిజన్ పరిధిలోని బెజ్జూరు, సిర్పూర్ రేంజ్ పరిధిలోని అధికారులకు దీనిపై అవగాహన లేదని సమాచారం. మరోవైపు ఏడాదిగా యానిమల్ ట్రాకర్లకు ప్రభుత్వం వేతనాలు కూడా ఇవ్వడం లేదు. దీంతో పులుల భద్రత గాలిలో దీప మవు తున్నది. ఇదే అదునుగా స్మగ్లర్లు, ఇతరులు అడవుల్లోకి చొరబడి పులుల ప్రాణాలను తీస్తున్నారు. ఇతర వన్యప్రాణులను వేటా డుతున్నారు. అయితే గతంలో ఇటువంటి సంఘటనలు జరిగినప్పటికీ అడవిశాఖ అధికారులు బయటకు పొక్కకుండా జాగ్రత్తలు తీసుకున్నారు..దరిగాం అడవుల్లో మృతి చెందిన పులుల అవశేషాలను అటవీశాఖ అధికా రులు ఫోరెన్సిక్ ల్యాబ్ కు పంపారు. అయితే పుల్లపై విష ప్రయోగం జరిగిందా? ఆవును తిన్న తర్వాత వాటి శరీరంలో ఎటువంటి మార్పులు చోటు చేసుకున్నాయి? కేవలం ఒక్క పులి మాత్రమే మృతి చెందిందా? లేక ఇలాంటి ఘటనలు ఏవైనా జరిగాయా? అనే విషయాలు పరీక్షల తర్వాత వెల్లడిస్తామని అటవీశాఖ అధికారులు అంటు న్నారు. మరోవైపు తిప్పేశ్వర్, తడో బా పులుల అభయారణ్యాల్లో పులుల సంఖ్య గణనీయంగా పెరిగింది. పులుల సంతతి పెరగడంతో కొన్ని పులులు కవ్వాలకు కారిడార్ హీ ఉన్న కడంబా అడవుల్లోకి రాకపోకలు కొనసాగిస్తున్నాయి. అంతేకాదు కొన్ని పులులు ప్రాదేశిక ఆధిపత్యం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. ఇందులో భాగంగానే ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన పులుల మీద దాడులకు పాల్పడుతున్నాయి. అయితే ఇటువంటి సంఘటనలు ఇటీవల తరచూ చోటు చేసుకుంటున్నాయని అటవీ శాఖ అధికా రులు అంటున్నారు.

## ప్రైవేటు బస్సుల్లో గంజాయి రవాణా



రాచకొండ: రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు వద్ద విజయవాడ జతీయ రహదారి పై ట్రావెల్స్ బస్సుల పై ఎక్సైజ్ అధికారులు దాడులు జరిపారు. మూడు బస్సుల్లో గంజాయి భారీగా పట్టుపడింది. గంజాయి తరలిస్తున్న 10మందిని అదుపులోకి తీసుకున్నారు. గంజాయి స్మగ్లర్లు ఏజెన్సి ఏరియాల నుండి బస్సుల ద్వారా నగరానికి గంజాయి తరలిస్తున్నారు.

## క్రీడలతో యువతకు మానసిక ఉల్లాసం సీఐ వసంత్ కుమార్



మధిర జనవరి 11 ప్రజాపాలన ప్రతినిధి మండలం పరిధిలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరైన నూతన సంవత్సర,సంక్రాంతి పండుగ పురస్కరించుకొని వైరా రోడ్లోని ఆత్కూర్ వద్ద యారగర్ల గోపాలరావు ట్రస్ట్ మెమోరియల్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ను మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ జై.వసంత కుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి సర్కిల్ ఇన్స్పెక్టర్ వసంత కుమార్ మాట్లాడుతూ క్రీడలు ఆడటం వల్ల క్రీడాకారులకు మానసిక ఒత్తులు దూరమవుతాయని,యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండేందుకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని ఇలాంటి క్రీడలను ప్రోత్సహిస్తున్న యారగర్ల గోపాలరావు మెమోరియల్ ట్రస్ట్ వారిని,కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# పెద్ద పల్లిలో త్రిముఖ పోటీ

పెద్దపల్లి, జనవరి 11,:పార్లమెంట్ ఎన్నికలు తెలంగాణలో మళ్లీ రాజకీయ వేడి రాజుకుంది. ఏ పార్టీ నుండి ఏ అభ్యర్థి పోటీ చేస్తారనే అంశంపై చర్చోపచర్చలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్ పార్టీ




నుండి పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో పోటీ చేసేది ఎవరు అనే విషయంపై ఆసక్తికరమైన చర్చ మొదలైంది. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో అసెంబ్లీ ఎన్నికల్లో ఏకపక్ష విజయాన్ని సాధించి రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టింది కాంగ్రెస్. రాబోయే పార్లమెంట్ ఎన్నికలను సైతం అత్యంత ప్రతిష్టాత్మకంగా పరిణమించాయి ఈ పార్టీకి. అందుకే అభ్యర్థుల ఎంపిక విషయంలో ఆచితూచి అడుగులు వేస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి ఎవరు అనే అంశం హాట్ టాపిక్ గా మారింది. గతంలో ఈ నియోజకవర్గం నుండి అత్యధికులు నాన్ లోకల్ అభ్యర్థులే పోటీ చేయడంతో, ఈసారి ఎన్నికల్లో లోకల్ కాండేటా..? మళ్లీ నాన్ లోకల్ క్యాండెటా..? అనే అంశంపై చర్చ కొనసాగుతోంది. పార్లమెంటు ఎన్నికల్లో వికారాబాద్‌కు చెందిన మాజీ మంత్రి ఆగం చంద్రశేఖర్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశారు. అప్పటి ఎన్నికల్లో ఃఖీూ అభ్యర్థి బోర్లకుంట వెంకటేష్ నేతకాని విజయం సాధించారు. అత్యధిక ఓట్లను సాధించి, ఆగం చంద్రశేఖర్ సమీప ప్రత్యర్థిగా రెండో స్థానంలో నిలిచారు. ప్రస్తుతం జరగబోయే ఎన్నికల్లో మాజీ కేంద్ర మంత్రి స్వర్గీయ వెంకటస్వామి మనుమడు, చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి తనయుడు గడ్డం వంశీకృష్ణ పెద్దపల్లి ఎంపీగా పోటీ చేసే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జోరుగా కొనసాగుతోంది. అయితే జరుగుతున్న ప్రచారానికి అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వంశీకృష్ణ వైపే మొగ్గుచూపుతుందా..? లేదంటే గతంలో ఇక్కడి నుండి పోటీ చేసి సత్తా చాటుకున్న ఆగం చంద్రశేఖర్ కు మరో మారు అవకాశాన్ని కల్పిస్తుందా అనే అంశం చర్చనీయాంశంగా మారింది. జిల్లా మంత్రిగా ఉన్న దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఈ ప్రాంత పార్లమెంట్ స్థానంపై ప్రత్యేక దృష్టి పెట్టే అవకాశాలు ఉన్న దరిమిలా వారిద్దరిని కాదని మరో అభ్యర్థిని రంగంలోకి దింపుతారా అనే చర్చ కూడా కొనసాగుతోంది. గడ్డం వంశీ కృష్ణకు పెద్దపల్లి ఎంపీ టికెట్ ను కేటాయిస్తే రాజకీయ వారసత్వంతో పాటు లోకల్ క్యాండేట్ అనే అస్త్రంతో బయటపడవచ్చనే అభిప్రాయాలు పలువురు నుండి వ్యక్తమవుతున్నాయి. అలా కాదని ఇతరులను ఇక్కడి నుండి పోటీ చేయిస్తే నాన్ లోకల్ క్యాండేట్ అనే ముద్ర పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరోవైపు ఃఖీూ పార్టీ స్థానికుడైన మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను ఇక్కడి నుండి ఎంపీగా బరిలోకి దింపేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం..ఈ నేపథ్యంలో పార్లమెంటు పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలను క్లీన్ స్వీప్ చేసిన కాంగ్రెస్ అధిష్టానం పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి ఎంపికపై తీసుకోబోయే నిర్ణయం సర్వత్ర ఆసక్తికరంగా మారింది. ఈ నియోజకవర్గంలో సింగరేణి కార్మికులు అధికంగా ఉన్నారు. దీంతో కార్మికుల్లో పట్టున్న నేత కోసం దృష్టి పెడుతున్నారు పార్టీ నేతలు. ఈ సీట్లో విజయం సాధిస్తామనే ధీమాతో కాంగ్రెస్ ఉంది. పూర్తిగా విభేదాలు పక్కన పెట్టి బలమైన అభ్యర్థిని రంగంలో దింపే ఆలోచనలో ఉంది కాంగ్రెస్..

## రైతుల సమస్యలపై కలెక్టర్‌కు వినతి



ఆసిఫాబాద్ జిల్లా జనవరి10 (ప్రజాపాలన,ప్రతినిధి) : కొమురం భీం జిల్లాలో వ్యవసాయమే ప్రధానంగా జీవనం సాగిస్తున్న రైతుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పరిష్కరించాలని జిల్లా బీసీ సంఘం రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు వైరగాడే మారుతి పటేల్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మారుతి పటేల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వ్యవసాయ పరిశోధనా మండలి వారి కృషి విజ్ఞాన కేంద్రాలను వెంటనే జిల్లాలో కూడా నెలకొల్పాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో రైతులు కవాల్కర్ నారాయణ, ఆనంద్ రావు,గణపతి, సదు, మెంగ్రే రామ, తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్పీసీకి లైన్ క్లియర్!




హైదరాబాద్, జనవరి 11,:తెలంగాణలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. రేవంత్ రెడ్డి కోరుకున్నదే జరిగింది.. టీఎస్‌పీఎస్సీ చైర్మన్ జనార్దన్‌రెడ్డితోపాటు సభ్యుల రాజీనామాను గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ బుధవారం ఆమోదించారు. దీంతో విద్యా ఉద్యోగాల విషయంలో పట్టుదలగా ఉన్న సీఎం రేవంత్ కు ఇప్పుడు నూతన చైర్మన్, సభ్యుల నియామకానికి మార్గం సుగమమైంది. టీఎస్‌పీఎస్సీ చైర్మన్ బి.జనార్ధన్‌రెడ్డి, ఐదుగురు సభ్యులు గత డిసెంబర్‌లో తమ పదవులకు రాజీనామా చేశారు. అయితే రాజీనామాల ఆమోదం విషయంలో గవర్నర్ ఆచితూచి అడుగులు వేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి రాజీనామాలు ఆమోదించాలని గవర్నర్‌కు లేఖ రాశారు. టీఎస్‌వీ ఎస్సీ చైర్మన్, సభ్యులు లేకపో వడంతో ఉద్యోగాల భర్తీపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోలే కపోతోందని లేఖలో పేర్కొన్నారు. ఈ క్రమంలో మంగళవారం ప్రభుత్వం కూడా గవర్నర్‌కు లేఖ రాసింది. రాజీనామాల ఆమోదం విషయంలో తమకు ఎలాంటి అభ్యంతరం లేదని వెల్లడించింది. ఈ క్రమంలో గవర్నర్ రాజీనా మాలకు ఆమోదం తెలిపా రు.ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగ నియా మకానికి టీఎస్‌పీఎస్సీ జాతీయ స్థాయిలో ఘనత సాధిం చింది. పలు రాష్ట్రాలకు రోల్ మోడ˘ల్‌గా నిలిచింది. ఆన్‌లైన్‌లో దర ఖా స్తుల స్వీకరణ, ఆన్‌లైన్‌లోనే పరీక్షల నిర్వహణ, పారదర్శకంగా ఫలితాల ప్రకటన, తదితర ప్రక్రియలకు సరికొత్త సాంకేతిక విధానంతో పూర్తిచేస్తూ ఆదర్శంగా నిలిచింది. 2021, మే 21న టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా జనార్దన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ క్రమంలోనే నూతన జోనల్ విధానం అమలులోకి వచ్చింది. దీంతో ఉద్యోగ ప్రకటనలు జారీలో జాప్యం జరిగింది. 2023 ఏప్రిల్ నుంచి ఉద్యోగ ప్రకటనలు జారీ చేసింది. 503 ఉద్యోగాలతో గ్రూప్?1 నియామకాలకు టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చింది. తర్వాత వరుసగా 30 వే ల ఉద్యో గాల భర్తీకి కూడా నో టి ఫికేషన్లు రిలీజ్ చేసి ందిపెద్ద సంఖ్యలో ఉద్యోగాల భర్తీకి పూనుకోవడంతో టీఎస్‌పీ ఎస్సీలోనే దొంగలు త యా ర య్యారు. గ్రూ ప్? 1తోపాటు పలు పరీక్షల కు సంబంధించిన ప్రశ్నపత్రాలు బయటకు రిలీజ్ చేశారు. దీంతో ఒక్కసారిగా టీఎస్‌పీఎస్సీ ప్రతిష్ట దిగజారింది. పోలీసు కేసులు నమోదు కావడం, ఉద్యోగులు జైలుకు వెళ్లడం, అప్పటికే నిర్వహించిన పరీక్షలన్నీ రద్దు చేయడం తదితర చర్యలు కమిష˘న్‌ను అప్రతిష్టపాలు చేశాయి. ఈ నేపథ్యంలో విపక్షాలతోపాటు, నిరుద్యోగులు కమిషన్ చైర్మన్‌తో పాటు సభ్యులను మార్చాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. కానీ, గత ప్రభుత్వం ఉలుకు పలుకు లేకుండా వ్యవహరించింది. తర్వాత పరిస్థితులు సద్దుమ ణిగాయి. దీంతో పరీక్షలు మళ్లీ నిర్వహించేందుకు టీఎస్‌పీఎస్సీ తేదీలను ప్రకటించింది. దీంతో నిరుద్యోగులు మళ్లీ చదువుపై దృ ష్టిపెట్టారు. ఈ క్రమంలో అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. మంత్రిగా ఉన్న కేటీఆర్ కూడా చివరకు టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన హామీ ఇచ్చారు. ఈ క్రమంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో చైర్మన్ జనార్దన్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. ఆ తర్వాత సభ్యులు కూడా ఆయన బాటలోనే నడిచారు. తాజాగా వారి రాజీనామాలను గవర్నర్ ఆమోదించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఏడాది చివరి నాటికి 2 లక్షల ఉద్యోగాల భర్తీకి హామీ ఇచ్చింది. అందులో భాగంగా వీలైనంత త్వరగా టీఎస్ పీఎస్ సీని ప్రక్షాళన చేసి.. కొత్త కమిషన్ తో ఉద్యోగాల భర్తీ చేయాలని భావిస్తోంది. ఇప్పటికే కమిషన్ లేకపోవడంతో గ్రూప్ -2 ఎగ్జామ్స్ వాయిదా పడ్డాయి. మరికొన్ని నోటిఫికేషన్లు వెలువడి ఎగ్జామ్ షెడ్యూల్ కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి ఉంది. దీంతో కమిషన్ ను వీలైనంత త్వరగా ఏర్పాటు చేయాలని రేవంత్ సర్కారు యోచిస్తోంది. మరోవైపు గతంలో పేపర్ లీకేజీ ఘటనతో అప్రతిష్ఠపాలైన పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళనలో భాగంగా బోర్డులో సభ్యుల సంఖ్యను సైతం పెంచాలని రేవంత్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. టీఎస్ పీఎస్ సీ చైర్మన్ సహా 11 మంది సభ్యులతో కొత్త బోర్డు ఏర్పాటుకను త్వరలోనే నోటిఫికేషన్ ఇవ్వనున్నారు. జనవరి చివరి నాటికే ఈ ప్రక్రియను పూర్తి చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. గ్రూప్ పరీక్షలు, ఇతర విభాగాల ఎగ్జామ్స్ అన్ని కొత్త బోర్డు ఏర్పాటు తర్వాత ఇప్పటికే అధ్యయనం చేసిన యూపీఎస్ సీ పరీక్షలన నిర్వహణ మాదిరి పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అనుకుం టున్నారు. టీఎస్ పీఎస్ సీ చైర్మన్ రేస్ లో మాజీ ఐఏఎస్ ఆకునూరి.

